18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
## అనంతపురం | శ్రీ సత్యసాయి
బుధవారం | 08 జనవరి 2025 | పేజీలు 14

10వ తరగతి పరీక్షలపై పక్కా ప్రణాళికతో ముందుకెళ్లండి..

## ప్రతి పాఠశాలలో
# మౌలిక వసతులు ఉండాల్సిందే..

**మెను ప్రకారం మధ్యాహ్నం భోజనం నాణ్యంగా ఉండాలి..**

**2 జిల్లాల విద్యాశాఖ అధికారులతో ఎమ్మెల్యే సునీత సమావేశం..**



**రామగిరి మేజర్ న్యూస్:** ప్రతి పాఠశాలలోనూ తాగునీరు, టాయిలెట్స్ ఇతర మౌళిక వసతులు కచ్చితంగా ఉండాల్సిందేనని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అధికారులను ఆదేశించారు. అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో రాప్తాడు నియోజకవర్గంలోని విద్యాశాఖకు సంభందించి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల విద్యాశాఖాధికారులు, అడిషనల్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్, సమగ్ర శిక్ష, సమగ్రశిక్ష ఇంజనీరింగ్ అధికారులు, నియోజకవర్గంలోని ఆరు మండలాలకు సంభందించిన మండల విద్యాశాఖా ధికారులు పాల్గొన్నారు. నియోజకవర్గంలోని పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో ఉన్న పరిస్థితులు, సమస్యల గురించి చర్చించారు. విద్యార్థుల

మిగతా 2లో




## కొనసాగుతున్న మోసాల పరంపర




**అడ్డుకట్ట వేయడంలో అధికారుల నిర్లక్ష్యం**

**తీవ్రంగా నష్టపోతున్న పేద రోగులు**

02

# చోద్యం చూస్తున్నారు..

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో గైనిక్ విభాగంలో మోసాల పరంపర యదేచ్ఛగా కొనసాగుతోంది. ఒకవైపు నేటి దినపత్రిక సూర్య వరుస కథనాలను ప్రచురిస్తున్న అధికారుల లో మాత్రం ఎలాంటి చలనం రావడం లేదు. మోసాలకు పాల్పడుతున్న వ్యక్తి సోమవారం మధ్యాహ్నం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఎమర్జెన్సీ ఆపరేషన్ థియేటర్ (ఈఓటి)లో ప్రసవం కోసం వచ్చిన వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి మరో ఇద్దరు బాధితులతో రెండు వేల రూపాయలను వేయించుకున్నాడని ఆరోపణలు వినిపిస్తున్నాయి. నేటి దినపత్రిక సూర్య వరుస కథనాలతో ప్రచురిస్తు న్న అధికార యంత్రాంగంలో కనీస మార్పు రావడం లేదు. వాటిని అడ్డుకట్ట వేయాల్సిన అధికారులు తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్న నేపథ్యంలో ఇలాంటి వ్యవహారం యదేచ్ఛగా సాగుతోందంటూ విమర్శలు వినిపిస్తున్నాయి. కేవలం అధికారులు దీనికి సంబం ధించి ఫిర్యాదు చేసి చేతులు దులుపుకుని పేద రోగుల బాధలను పట్టించుకునే పాపాన పోవడం లేదు. వారి నిర్లక్ష్య ధోరణికి ఇదే నిదర్శనంగా మారింది.



## నాణ్యమైన వైద్యసేవలు
# అందించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,**

**సరిపడే రక్తనిధి అందుబాటులో ఉంచాలి**

**నగరంలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీని, సిడి ప్రభుత్వ ఆసుపత్రిని, క్యాన్సర్ ఆసుపత్రిని, జిజిహెచ్‌లోని రక్తనిధి కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీని, ప్రభుత్వ హోమియో వైద్యశాలను, సిడి ప్రభుత్వ ఆసుపత్రిని, క్యాన్సర్ ఆసుపత్రిని జిజిహెచ్ లోని రక్తనిధి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తనిఖీ చేశారు. మంగళవారం ముందుగా నగరంలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీని తనిఖీ చేసి, రోజుకు ఎంతమంది రెడ్ క్రాస్ నుంచి రక్తం తీసుకు వెళుతున్నారు, నిన్న ఎంత మంది రక్తం

మిగతా 2లో



## రెవెన్యూ సదస్సులు
# సద్వినియోగం చేసుకోండి : జేసీ

**గుత్తి, మేజర్ న్యూస్ :** గ్రామంలోని భూ సమస్యలు పరిష్కారం కొసం ప్రభుత్వం నిర్వాహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ శివ నారాయణ్ శర్మ తెలిపారు. మంగళవారం మండలంలోని దర్మాపురం తహసీల్దార్ డి.ఓబులేసు అద్యక్షతన నిర్వహించిన రెవెన్యూ సదస్సులో జాయింట్ కలెక్టర్ శివనారాయణ్ శర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామంలో రైతులు మద్య నేలకొన్న. భూ సమస్యలు వారు సమిష్టిగా ఆధికారులకు సహకారించి భూ సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. ప్రజలు తమ సమస్యలతో కూడిన అర్జీలు తీసుకున్నారు. అనంతరం తహశీల్దార్ డి.ఓబులేసు ను మండల సర్వేయర్ సాయి ను ఆడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

03

**గత ప్రభుత్వ హయాంలో ఇష్టానుసారంగా వ్యవహారం**

**ఆయన అక్రమ ఆర్జనకు అడ్డు అదుపు లేదు**

**మళ్లీ దోచుకునేందుకు సింగనమల నియోజకవర్గంలో పాగా..**

**వసూళ్లను అలవాటుగా మార్చుకున్న వైనం**



## వసూల్ రాజా
# మాకొద్దు.. బాబోయ్!!

**శింగనమల నియోజకవర్గంలోని పుట్లూరు మండల కేంద్రంలో ఈవో ఆర్డీగా పనిచేసిన అధికారి జిలాన్ బాషా గత ప్రభుత్వ పెద్దల అండదండలతో ఇష్టానుసారంగా తన వ్యవహారాన్ని కొనసాగించాడు.. ఏకంగా ఐదేళ్ల కాలంలో రూ.15 కోట్ల మేర ఆస్తులను సంపాదించాడని భారీ ఎత్తున విమర్శలు వినిపిస్తున్నాయి.**

■ అనంతపురం, మేజర్ న్యూస్

మిగతా 3లో

## హెచ్ఎంపీవీ వైరస్‌పై
# ఆందోళన వద్దు

**వ్యాపించే అవకాశం ఉన్నా అడ్డుకుంటాం..**

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఫిరోజ్ బేగం**


జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఫిరోజ్ బేగం

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** చైనా దేశంలో ఉద్భవించి భారత్ లోని పలు ప్రాంతాలలో వెలుగు చూస్తున్న హెచ్ఎంపీవీ వైరస్ పై ఎలాంటి ఆందోళనలు చెందరాదని, ఒకరి నుంచి ఒకరికి వ్యాపించే అవకాశం ఉన్న వాటికి అడ్డుకట్ట వేయడం జరుగుతుందని శ్రీ సత్యసాయి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఫిరోజ్ బేగం పేర్కొన్నారు. మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ ఈ వైరస్ గురించి ప్రజలు భయపడాల్సిన అవసరం లేదన్నారు. సీజనల్ వ్యాధుల గానే ఈ వైరస్ ను పరిగణించవచ్చునని, కర్ణాటక రాజధాని బెంగళూరులో ఓ చిన్నారికి వైరస్ రావడం గుర్తించడం జరిగిందని, శ్రీ సత్య సాయి జిల్లాకు బెంగళూరు నుంచి రవాణా ఎక్కువగా ఉన్నందున వ్యాధి సంక్రమించే అవకాశం ఉందని, వ్యాధి సంక్రమించకుండా కరోనా వైరస్ నియంత్రణకు ఎలాంటి చర్యలు చేపట్టేమో ప్రభుత్వం అలాంటి చర్యలు చేపట్టడానికి సిద్ధంగా ఉందన్నారు. రైల్వే స్టేషన్, బస్ స్టేషన్ తదితర ప్రాంతాలలో విరివిగా ప్రచారం చేయాలని డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అధికారులు జూమ్ ద్వారా తమకు ఆదేశాలు జారీ

మిగతా 3లో

## ఎస్సీ కులగణనపై 12వ తేదీ వరకు అభ్యంతరాల స్వీకరణ

### జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్. వి

**అనంతపురము, మేజర్ న్యూస్:** ఎస్సీ కులగణనపై నిర్వహిస్తున్న అభ్యంతరాల (ఆడిట్ ప్రక్రియ) స్వీకరణ గడువును జనవరి 12వ తేదీ వరకు పొడిగిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్. వి గారు తెలిపారు. జనవరి,07వ తేదీతో గడువు ముగియనుండటంతో మరొక 5 రోజులు పొడిగిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసిందని మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్ఓపీ విధివిధానాలు తెలుపుతూ ప్రభుత్వం 265 నంబరు జీవో విడుదల చేసినట్లు తెలిపారు. ఈ మేరకు జనవరి 12వ తేదీ వరకు కులగణనపై నిర్దేశిత ప్రాంతాల్లో సంబంధిత అధికారులు ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరిస్తారన్నారు. స్వీకరించిన వివరాలను ఆన్లైన్ ప్రక్రియ ద్వారా జనవరి 16వ తేదీ వరకు అధికారులు నమోదు చేస్తారని, అనంతరం అన్ని తనిఖీలు పూర్తి చేసి తుది కులగణన సర్వే వివరాలను జనవరి 20వ తేదీన గ్రామ, వార్డు సచివాలయాల వద్ద విడుదల చేస్తారని వెల్లడించారు. మండల ప్రత్యేక అధికారులు సంబంధిత ప్రక్రియను పూర్తి స్థాయిలో పర్యవేక్షించాలని ప్రకటన ద్వారా ఆదేశించారు.

## జీడిపల్లి గ్రామంలో ఘనంగా ముగిసిన శ్రీ పెద్దమాంబ ఊరిదేవర



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని జీడిపల్లి గ్రామంలో సోమవారం ఘనంగా శ్రీ పెద్దమాంబ ఊరిదేవర ప్రారంభమై అయింది. ఊరిదేవర సందర్భంగా గ్రామ దేవత శ్రీ పెద్దమాంబకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం అర్ధరాత్రి 12 గంటలకు అమ్మవారికి దున్నపోతును బలి ఇచ్చారు మంగళవారం తెల్లవారుజామున భక్తులు, గ్రామ ప్రజలు పొట్టేలను పెద్దమాంబకు బలి ఇచ్చి కోర్కెలు తీర్చుకున్నారు. వచ్చిన బంధువులు, భక్తులతో గ్రామ ప్రజలతో గ్రామం కిటకిటలాడింది. అలాగే గ్రామంలో వెలసిన దుకాణాలలో భక్తులు మహిళలు వస్తువుల కొనడంతో గ్రామం రద్దీగా మారింది ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా సీఐ చిన్న గౌస్, ఎస్సై శివ పోలీస్ సిబ్బందితో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక చేయూత



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని లత్తవరం గ్రామంలో మృతురాలి కుటుంబానికి మాజీ సర్పంచ్ బోధపాటి గోవిందప్ప రూ.5000ల నగదు సాయం అందచేశారు. గ్రామంలోని తెదేపాకి చెందిన నాగరాజు భార్య అనూష అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. మాజీ సర్పంచ్ బోధపాటి గోవిందప్ప మృతురాలి స్వగృహాన్ని సందర్శించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. తన వంతు సాయంగా మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక చేయూతనందించి వారిలో మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు వి మోహన్, వార్డు సభ్యులు అంజి, మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్, మాజీ వైఎస్ సర్పంచ్ ఓబులేసు, కొమ్ము రాజేష్, మీనుగ రామాంజనేయులు, క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

## చెడిపోయిన చేతి పంపునకు మరమ్మతు పనులు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నెరమెట్ల గ్రామంలో చెడిపోయిన చేతిపంపుకు అధికారులు మంగళవారం మరమ్మత్తు పనులు చేపట్టినట్లు పంచాయతీ కార్యదర్శి పవన్ కుమార్ తెలిపారు. గ్రామంలో దేవమ్మ గుడి ఆవరణంలో ఉన్న చేతి పంపు గత రెండేళ్లుగా చెడిపోయి అందుబాటులో లేకపోవడంతో స్థానిక తెదేపా నాయకులు వన్నారెడ్డి, భీమప్ప, పర్వతయ్య సచివాలయ కార్యదర్శి ఆధ్వర్యంలో ఉరవకొండ ఎంపీడీవో ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లారు. ఎంపీడీవో తక్షణమే స్పందించి, బోరు రిపేరి పనులు చేయించినట్లు తెలిపారు. బోరు ప్రజలకు అందుబాటులోకి రావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. చేతి పంపుకు మరమ్మత్తు పనులు చేయించి బోరు అందుబాటులోకి తేవడంతో గ్రామస్తులు అధికారులకు ధన్యవాదములు తెలిపారు. బోరు అందుబాటులో తెచ్చేందుకు కృషిచేసిన తెదేపా నాయకులు వన్నా రెడ్డి, భీమప్ప, పర్వతయ్య కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# నాణ్యమైన వైద్యసేవలు అందించాలి

» మొదటి పేజీ తరువాయి

తీసుకువెళ్లారు, ఇక్కడ మౌలిక సదుపాయాలు, టెక్నికల్ సిబ్బంది ఎంతమంది ఉన్నారు, తదితర పూర్తి వివరాలను జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. తగినంత రక్తనిధి అందుబాటులో ఉండేలా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అనంతరం ప్రభుత్వ హోమియో వైద్యశాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. హోమియో వైద్యశాలకు మందులు సరఫరా అవుతున్నాయా అంటూ ఆరా తీశారు. ఇక్కడ వైద్య సేవలు బాగా అందిస్తున్నారా అంటూ రోగులను అడిగి తెలుసుకున్నారు. వైద్యశాల భవనాల స్థితిగతులను పరిశీలించాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.దతదనంతరం సిడి ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని ప్రతి గదిని పరిశీలించి సదుపాయాలను, వైద్య సేవల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఇక్కడ రోజుకు 300 నుంచి 400 మంది రోగులు వస్తుండగా, అవసరమైతే మరింత మంది డాక్టర్లను నియమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డా. ఈబి.దేవి, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ డా. లక్ష్మణ్ ప్రసాద్, మెడికల్ ఆఫీసర్ డా.శంకర్ గౌడ్, టెక్నీషియన్ భాస్కర్, సిడి ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్లు డా. నవీన్, డా.లత, డా.కృష్ణవేణి, డా.మిథున్, డా.భారతి, రోగులు, తదితరులు పాల్గొన్నారు.

ఆ తర్వాత నగరంలో శారద నగర్ లో ఉన్న క్యాన్సర్ యూనిట్ ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. అక్కడ రోగులకు వైద్య సేవలు, సదుపాయాల కల్పన గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నగరంలోని ప్రభుత్వ సర్వజన వైద్యశాల (జిజిహెచ్)లోని రక్త నిధి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఇందులో భాగంగా ఖైదీల వార్డు పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రక్త నిధి కేంద్రంలో ఇప్పుడు ఏ విధమైన ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఉంది, ఇంకా ఏ విధమైన ఇన్ఫ్రాస్ట్రక్చర్ అవసరం అవుతుంది, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకుని, వాటి ఏర్పాటుకు అవసరమైన ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డా. ఈబి.దేవి, ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, ఆర్ఎంఓ డా. హేమలత, ఆర్ఎంవో డా.పద్మజ, డ్రగ్స్ ఏడి రమేష్ రెడ్డి, ఎంఎస్ఐడిసి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పాఠశాలలో మౌలిక వసతులు ఉండాల్సిందే..

» మొదటి పేజీ తరువాయి

హాజరు శాతం, ఉపాధ్యాయుల కొరత వంటి అంశాల గురించి ఆరా తీశారు. సత్వరమే చేపట్టాల్సిన పనులు ఏంటన్నది తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ.. ప్రతి పాఠశాలలో మౌలిక వసతులు తాగునీరు, మరుగు దొడ్లు, విద్యార్థులక నుగుణంగా తరగతి గదులు ఉండేలా చూడాలన్నారు. పాఠశాలల్లో పరిశుభ్రతను పాటించేల చూడాలన్నారు. విద్యార్థులకు కూడా పరిశుభ్రతపై ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ మెనూ ప్రకారం నాణ్యమైన మధ్యాహ్నం భోజనాన్ని విద్యార్థులకు పంపిణీ చేయించాలన్నారు. జూనియర్ కళాశాలల్లో పిల్లలకు కూడా సంబంధిత ప్రిన్సిపల్ సమన్వయంతో నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు. బడ్జెట్ ఉంటే భోజన ఏజెన్సీ వారికి ఆయాలకు సకాలంలో బిల్లులు చెల్లించాలని, పాఠశాలల్లో ఉన్న ఆర్ఓ ప్లాంట్లన్నీ పనిచేసేలా చూడాలని సూచించారు. గత నెలలో మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ అన్ని పాఠశాలలో బాగా నిర్వహించారని.. భవిష్యత్తులో ఇలాంటివి మరిన్ని నిర్వహించాలన్నారు. ఎప్పటికప్పుడు విద్యార్థుల చదువు, ప్రవర్తన గురించి తల్లిదండ్రులకు తెలియజేయాలని.. పాఠశాల అభివృద్ధిలో పూర్వ విద్యార్థులను స్థానిక ప్రజలను భాగస్వామ్యం చేయాలని సూచించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సూచించినట్టుగా పాఠశాలలను రాజకీయాలకు దూరంగా ఉంచాలని.. పార్టీలతో సంబంధం లేకుండా అందర్నీ సమానంగా చూడాలన్నారు.

మండల విద్యాశాఖాధికారుల విన్నపం మేరకు, మండల విద్యాశాఖాధికారి కార్యాలయాల మరమ్మత్తులకు అంచనాలు తయారు చేయాలని ఇంజనీరింగ్ సిబ్బందిని ఆదేశించారు. కనగానపల్లి కేజీబీవీలో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ సమస్యను సంబంధిత విద్యుత్ శాఖాధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరించాలని సూచించారు. అన్నిటికంటే ముఖ్యంగా 10వ తరగతి పరీక్షలు దగ్గరపడుతున్న నేపథ్యంలో ఇప్పటి నుంచే కచ్చితమైన ప్రణాళికతో ముందుకెళ్లాలన్నారు. రాప్తాడు నియోజక వర్గంలోని అన్ని మండలాల్లో 10వ తరగతి పరీక్షల్లో 100% ఉత్తీర్ణత సాధించే విధంగా పిల్లలను సిద్ధం చేయాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.

## చోద్యం చూస్తున్నారు..

» మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఈ వ్యవహారం గత కొన్ని నెలల నుంచి సాగుతుందా లేక సంవత్సరాల నుంచి సాగుతుందా అనే అనుమానం వ్యక్తం అవుతోంది. దీనికి సంబంధించి ఇప్పటికే సమగ్ర విచారణ చేసి సంబంధిత వ్యవహారంపై పూర్తి నివేదికలను పేద రోగులు నష్టపోతున్న వారిపట్ల చొరవ చూపి వారిని నష్టపోకుండా చేయాల్సిన బాధ్యతను కూడా అధికార యంత్రాంగం చేయకపోవడంపై భిన్న రకాలైన విమర్శలు వినిపిస్తున్నాయి. వారి వ్యవహారం యథేచ్ఛగా సాగుతున్న నేపథ్యంలో వారికి ఇక్కడి సిబ్బంది పూర్తి సహకారాలు అందదండలు ఉండడంతోనే మొత్తం వ్యవహారం సాగుతోందని విమర్శిస్తున్నారు. ప్రతిరోజు గైనిక్ విభాగానికి వేల సంఖ్యలో ప్రసవం కోసం ఇతర వైద్య చికిత్సల కోసం వస్తుంటారు. వారి పట్ల చిత్తశుద్ధిగా వ్యవహరించాల్సిన అధికార యంత్రాంగం తమ మొద్దు నిద్రను వీడకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాడంతో ఈ వ్యవహారం రోజువారి తంతుగా మారింది.

### తూతూ మంత్రంగా పర్యవేక్షణ

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో జరుగుతున్న చీకటి వ్యవహారంపై ఆయా దినపత్రికలు రోజువారి కథనాలతో అధికారులను ప్రజా ప్రతినిధులను జాగృతం చేస్తున్న నేపథ్యంలో అప్పటికప్పుడు ఉదయం ప్రధాన అధికారులు లేకుండా ఉన్నతాధికారులు తూతూ మంత్రంగా పర్యవేక్షణలు చేస్తున్నారు. దీనికి సంబంధించి కేవలం అక్కడి రోగులతో చుట్టపు చూపుగా మాట్లాడి చేతులు దులుపుకుంటున్నారు. పేద రోగుల బాధలు వారికి పట్టనట్లు వ్యవహరిస్తుండడంతోనే ఇలాంటి వ్యవహారం యదేచ్ఛగా సాగుతోందని విమర్శలు వినిపిస్తున్నాయి. వరుస కథనాలు ప్రచురిస్తున్న దీనికి సంబంధించి విచారణ కూడా లేకుండా కేవలం ఉన్నతాధికారులను ప్రజాప్రతినిధులను తప్పుదోవ పట్టిస్తూ వ్యవహారాన్ని నడిపిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. వీరి వ్యవహారంపై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ప్రజాప్రతినిధులు దీనిపై దృష్టి పెట్టి పేద రోగుల ఆర్థిక ఇబ్బందులను ఆదుకోవాలని కోరుతున్నారు.

## కోనంపల్లి గ్రామంలో మొదలైన శ్రీ పెద్దమ్మ తల్లి జాతర



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కోనపల్లి గ్రామంలో శ్రీ పెద్దమ్మ తల్లి జాతర మంగళవారం ఉదయం ప్రారంభమైంది. స్వస్తి శ్రీ క్రోధి నామ సంవత్సరం పుష్యమాసం బహుళ మంగళవారం కోనంపల్లి గ్రామం లో వెలసిన శ్రీ పెద్దమ్మతల్లి జాతర మహోత్సవం కార్యక్రమాలు ఉదయం 9గంటల నుండి గంగపూజ, దీపారాధన, స్వస్తి వాచనం, దేవానాంది, ఆచార్య ది వృత్వికరణం, పంచగవ్యం, రక్షా బంధనం, దేవానాంది, కలశస్థాపన, అమ్మవారికి అభిషేకం, ఒక గంటకు పుట్టపూజ, సొక్క బోజన కార్యక్రమము, దిగ్గు జనము, శాంతి హోమం, పూర్ణాహుతి, మహా మంగళారతి నిర్వహించి, తీర్థ ప్రసాద వినియోగం చేపట్టారు. మేటి బాణము కాట్ర బాణము, తలారి బాణము, గట్టు బాణము, గౌడు బాణము, రతి బాణము, రతి సాయంత్రం 6గంటలకు నిర్వహించడం జరిగినది. అనంతరం రాత్రి 11:30కు పోతు బలిప్రధానము, మహా పూజ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు మరియు భక్తులు తెలిపారు.

## నింబగల్లు గ్రామంలో రెవెన్యూ సదస్సు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం గ్రామంలో నెలకొన్న భూ సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా గ్రామస్థాయిలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు, ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఉరవకొండ తహశీల్దార్ ఎస్. మహబూబ్ బాషా తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని నింబగల్ రెవెన్యూ గ్రామంలో తహశీల్దార్ అధ్యక్షతన రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి భూ సమస్యలు, వివాదాలు ఉన్నా వాటిని వ్రాత పూర్వకంగా అర్జీలు రూపంలో అధికారులకు అందజేయాలని సూచించారు. వాటిని పరిశీలించి తక్షణమే భూ సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. ప్రజలు భూ సమస్యలకు సంబంధించి పది అర్జీలను అధికారులకు అందజేయగా సిబ్బంది వాటికి సంబంధించి రసీదులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ ఎంపీడీవో రవి ప్రసాద్, ఆర్ఐ రామకృష్ణ, దేవాదాయ శాఖ ప్రత్యేక అధికారి కే విజయ్ కుమార్, రీ సర్వే ఉప తహశీల్దార్ పవన్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు శిల్ప, వెంకటేశులు, వీఆర్వోలు నాగన్న, గోపాల్, మండల విస్తరణ అధికారి సతీష్ కుమార్, సర్వేయర్లు రామ్ రహీం, భాస్కర్, సంతోష్, శ్రీరామ్, డిజిటల్ అసిస్టెంట్ అహ్మద్, దేవదాయ సిబ్బంది పురుషోత్తం, ఎంపీఈఓ హేమ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అవమానంతో విద్యార్థి ఆత్మహత్యాయత్నం

### నగరంలోని తపోవనం ఉన్నత పాఠశాలలో ఘటన



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగర శివారులోని తపోవనం జడ్పీ ఉన్నత పాఠశాలలో ఘోరమైన సంఘటన చోటుచేసుకుంది. పదవ తరగతి చదువుతున్న సంతోష్ అనే విద్యార్థి మంగళవారం ఉదయం పాఠశాల ప్రాంగణంలో పాఠశాలకు ప్రభుత్వం సరఫరా చేసిన ఫినాయిల్ తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన చోటుచేసుకుంది. నారాయణపురం పంచాయతీ పరిధిలోని ఇందిరమ్మ కాలనీకి చెందిన రాధా అనే కార్మికురాలి కుమారుడైన సంతోష్ స్థానిక తపోవనం జడ్పీ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్నాడు. అయితే అతను ఇంటికి సంబంధించి పనులలో అత్యంత చురుకుగా వ్యవహరిస్తుంటాడు. పాఠశాలలోని ఉపాధ్యాయునులకు సైతం అతను సహాయకుడిగా పనిచేస్తుంటాడు. దీంతో అతని స్నేహితులు తోటి విద్యార్థులు అతనిని హేళనగా మాట్లాడుతూ మానసిక క్షోభకు గురి చేశారు. ఈ అంశానికి సంబంధించి ఉపాధ్యాయులకు సైతం తెలియజేసిన వారు కూడా అతనిని ఇబ్బందులకు గురి చేశారని వారి కుటుంబ సభ్యులు తెలిపారు. దీంతో తీవ్ర మనస్తాపం చెందిన ఆ విద్యార్థి ఎవరు ఊహించని విధంగా జడ్పీ ఉన్నత పాఠశాల ప్రాంగణంలోనే ప్రభుత్వం సరఫరా చేసిన ఫినాయిల్ తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. దీంతో గమనించిన వారి కుటుంబ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు ఆటోలో అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. అతనిని పరీక్షించిన వైద్యులు మెరుగైన వైద్య సేవలను అందిస్తున్నామని తెలిపారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు పిలుపునిచ్చారు.

## వసూల్ రాజా మాకొద్దు..

# బాబోయ్!!

▸▸ మొదటి పేజీ తరువాయి

ఇందులో భాగంగా గత ఐదేళ్ల కాలంలో ఆయన చెప్పిందే వేదం ఆయన చెప్పిందే రేటు అనే తీరుగా శింగనమల నియోజకవర్గ కేంద్రంలో మొత్తం వ్యవహారాన్ని ప్రస్తుతం  పుట్లూరు కేంద్రం లో నడిపిస్తున్నాడు.  గత ప్రభుత్వ హయాంలో తాడిపత్రి మండలంలో ఈవో ఆర్డీగా వ్యవహరిస్తున్న అతను మండల పరిషత్ అధికారిగా అదనపు బాధ్యతలను స్వీకరించి ఏకంగా ఆయన దోచుడుకు అడ్డు అదుపు లేకుండా పోయింది. తాడిపత్రిలో గతంలో లేఅవుట్ లలో ఇష్టానుసారంగా వసూళ్లను చేసి కోట్ల మేర ఆస్తులను కూడబెట్టుకున్నాడు.

### గత ప్రభుత్వ అండదండలతో దోపిడీ

గత  ప్రభుత్వ పెద్దల అండదండలు ఉండడంతో ఎవరు అడ్డు చెప్పకపోవడం ప్రధాన కారణమైంది. దీంతో గత ఐదేళ్ల కాలాన్ని యథేచ్ఛగా సాగించిన ఆయన మరోసారి  భారీ ఎత్తున డబ్బులు ఖర్చు పెట్టి సింగనమల నియోజకవర్గానికి ఈవో ఆర్డీగా వేయించుకున్నాడు. అలవాటు పడిన ప్రాణం ఎందుకు వదిలిపెడుతుంది అన్న చందంగా మరోసారి తన అవినీతి అక్రమాలకు కేంద్రంగా శింగనమల నియోజకవర్గంలోని పుట్లూరు మండలాన్ని కేంద్రంగా చేసుకొని వసూళ్లకు వ్యూహాలను రచించుకున్నాడు.

### కార్యదర్శులందరూ ప్రతినెల రూ.2వేలు చెల్లించాలి!

### ఇదే ప్రధాన నిబంధన

సింగనమల నియోజకవర్గ పరిధిలో పనిచేసే కార్యదర్శులు సచివాలయంలో ఉన్న కార్యదర్శులతో సహా ప్రతి ఒక్కరు ప్రతినెల 2000 రూపాయలను అందించాలని నిబంధనలను పెట్టాడు. వాటికి సంబంధించి ఎవరు చెప్పినా వినకుండా తప్పనిసరిగా 2000 రూపాయలను ఇవ్వాల్సిందేనంటూ నిబంధన పెట్టాడు. తాను పెట్టిన నిబంధనను అతిక్రమిస్తే వారిని వేధింపులకు గురి చేయడం ఇబ్బందులు పెట్టడం ఆయన చేస్తున్న ప్రధాన పని. కార్యదర్శులతో పాటుగా ప్రజలను కూడా డబ్బుల కోసం పీడిస్తున్న వైనం పెద్ద ఎత్తున దృష్టికి వచ్చింది. దీంతోపాటుగా ఆ నియోజకవర్గంలో పోస్టింగ్ కోసం పార్లమెంట్ అభ్యర్థికి రూ.పది లక్షలు ముట్టజెప్పి పోస్టింగ్ తెచ్చుకున్నాడని తీవ్రమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో యాడికి మండల కేంద్రంలో పనిచేసిన సమయంలో భారీ ఎత్తున అవినీతికి పాల్పడిన సంఘటనలు చోటుచేసుకున్నాయి. పనిచేస్తున్న ప్రతిచోట ఇతను వసూళ్లకు పాల్పడిన వైనాలు పెద్ద ఎత్తున ఉన్నాయి.  దీంతో శింగనమల నియోజకవర్గ పరిధిలో ఉన్న కార్యదర్శులు "ఈవో ఆర్డీ మాకొద్దు మహాప్రభో" అంటూ అర్థించుకుంటున్నారు. ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో చేసిన అవినీతిపై దృష్టి పెట్టి ప్రస్తుత ప్రభుత్వ హయాంలో జిల్లా కలెక్టర్ ఇతర ఉన్నతాధికారులు చొరవచూపి ఇతనిపై విచారణ చేసి తగిన చర్యలు తీసుకోవాలని పలువురు బాధితులు కోరుతున్నారు.

## ఇనిస్ట్యూట్ ఆఫ్ కార్పొరేటివ్ మేనేజ్మెంట్ హైదరాబాద్ వారిచే సహకార సంఘాల అభివృద్ధి పై అవగాహన కార్యక్రమం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలోని స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నందు మంగళవారం ఇన్స్టిట్యూట్ ఆఫ్ కార్పొరేటివ్ మేనేజ్మెంట్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో సహకార సంఘాల అభివృద్ధి పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఇన్స్టిట్యూట్ ఆఫ్ కార్పరేటివ్ మేనేజ్మెంట్ హైదరాబాద్, (ఏపీ మరియు తెలంగాణ) కోఆర్డినేటర్ ఎస్ ఎల్ఎన్ టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సహకార సంఘాల అభివృద్ధి కార్యక్రమంపై సంఘ సిబ్బందికి, సభ్యులకు అవగాహన కల్పించారు. సంఘం బలోపేతం గురించి సభ్యుల ద్వారా సేకరించిన సూచనలు స్వీకరించారు. మరియు సంఘం నందు నిర్వహిస్తున్న సిఎస్సి (కస్టమర్ సర్వీస్ సెంటర్) కేంద్రం, ప్రధానమంత్రి జన ఔషధీ కేంద్రముల సేవలు గురించి సభ్యులందరికీ అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏడిసిసి హెచ్ఓ ఆర్వి కృష్ణారెడ్డి, ఏజిఎం లక్ష్మి ప్రసన్న, ఏయం హరిణి, బ్యాంక్ సిబ్బంది, ఎస్డిఎల్ఎల్సిఓ సహకార సంఘం సెక్రెటరీ పాండురంగ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## ఆ నలుగురు సేవాసమితి ఆధ్వర్యంలో అనాథ మృతదేహానికి అంతిమ సంస్కారాలు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలో మంగళవారం ఆ నలుగురు సేవాసమితి ఆధ్వర్యంలో అనాథ మృతదేహానికి అంతిమ సంస్కారం నిర్వహించడం జరిగింది. పూర్తి వివరాలు... పట్టణంలోని స్థానిక రైల్వే స్టేషన్ రోడ్ నందు గుర్తు తెలియని వ్యక్తి సుమారు (40) అనారోగ్యంతో మృతి చెందాడు. స్థానికులు పోలీసుల సమాచారం ఇవ్వగా ఆ నలుగురు సేవా సమితి అధ్యక్షులు మంజుల వెంకటేష్ సూచన మేరకు ఆనలుగురు సేవా సమితి సభ్యులు మృతుడికి అంతిమ సంస్కారాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆ నలుగురు సేవా సమితి అధ్యక్షులు మంజుల వెంకటేష్, ఉపాధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, చక్రపాణి, రవీంద్ర, సభ్యులు పురుషోత్తం, మహేష్, భాగ్యరాజు బాబు, వంశీ, లింగేశ్వర్, కృష్ణమూర్తి, వేణు, ఈరమ్మ, రత్నమ్మ, ప్రవీణ్, కానిస్టేబుల్ సునీల్, ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## బాలికల విద్యే ధ్యేయంగా

# మండల స్థాయి శిక్షణ



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** బాలికల చదివే ధ్యేయంగా సీడీపీఓ అద్వర్యంలో శిక్షణ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ లక్ష్మి ప్రసన్న మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో బాల్య వివాహం జరగకుండా చూడటం, బాలిక విద్య ను ప్రోత్సాహించడం, బడికి వెళ్ళని పిల్లలను గుర్తించి వారిని గ్రూప్ చేసి నెలలో రెండు సార్లు వీరికి, వీరి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించి బాల్య వివాహం జరగకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. యుక్త వయసులో హార్మోన్ వల్ల వారి ఆలోచనలో వచ్చే మార్పులు, శారీరక మార్పులు, చదువు మరియు వారి లక్ష్యం వైపుగా వారిని నడిపించే విధంగా వచ్చిన అధికారులందరూ పని చేయాలి అన్నారు. వీటిపై సచివాలయం మహిళా సంరక్షక కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్స్ నోడల్ ఉపాధ్యాయులు ఏఎన్ఎంలు అంగన్వాడీ కార్యకర్తలు అందరికీ శిక్షణ ఇచ్చామన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథి తహసీల్దార్ మాట్లాడుతూ ఎక్కడైనా చైల్డ్ మ్యారేజ్ సమాచారం వుంటే తమకు తెలియచేయాలి అని అన్నారు. మండలంలో ఎక్కడ కూడా చైల్డ్ మ్యారేజ్ జరగకుండా ప్రతీ ఒక్కరు తమ బాధ్యతగా వ్యవహారించాలి అని తెలిపారు. ఎంపీడీఓ మాట్లాడుతూ బాల్య వివాహం సమాజ అభివృద్ధికి ఆటంకం కనుక 18 సంవత్సరాలలోపు అమ్మాయిలకి పెళ్లిళ్లు చేసే సంస్కృతిని రూపుమాపే దిశగా అందరం సమిష్టిగా కృషి చేద్దామని తెలిపారు. మాట్లాడుతూ బాలిక విద్య కోసం ప్రభుత్వం చాలా కృషి చేస్తుందని ప్రతి స్కూల్లో బాలికల ఉత్తీర్ణత శాతం పెరిగే విధంగా అవగాహన కల్పించాలని తెలియజేశారు. బాల్య వివాహం గురించి డ్వాక్రా గ్రూపులోని ప్రతి ఒక్కరికి అవగాహన తెలియజేస్తున్నాము కనుక టీంలో ఉన్న వాళ్ళందరూ తప్పనిసరిగా గ్రూపు సభ్యులతో కలిసి మీటింగ్ కండక్ట్ చేసి ఆడపిల్లల చదువు కోసం కృషి చేయాల్సిందిగా తెలిపారు. బాల్య వివాహ నిషేధ చట్టం గురించి తెలిపారు. మెడికల్ ఆఫీసర్ టీనేజ్ ప్రెగ్నెన్సీ ప్రమాదాలు మరియు మాతృ మరణాలు శిశు మరణాలు వీటన్నిటికీ కూడా కారణం బాల్య వివాహం కనుక కనుక దీనిపై దృష్టి పెట్టాల్సిన అవసరం చాలా ఉందని తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దార్ ఫని కుమార్, ఎంపీడీవో శ్రీనివాసులు, ఏఎస్ఐ శంకర్ రెడ్డి, ఎంఈఓ లక్ష్మన్న, భవాని శంకర్, డాక్టర్ శిరీష, మహిళా పోలీసులు అంగన్వాడీ కార్యకర్తలు, టీచర్స్ ఏఎన్ఎం వెల్ఫేర్ అసిస్టెంట్లు ఐసిడిఎస్ సూపర్వైజర్లు పాల్గొన్నారు.



## హులికల్లు రెవిన్యూ సదస్సులో అధికారులకు 31 అర్జీలు - పాల్గొన్న ఇంచార్జ్ తహశీల్దార్

**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** మండలంలోని హులికల్లు పంచాయతీలో రెవెన్యూ సదస్సు మంగళవారం కల్యం గ్రామంలో నిర్వహించారు. ఇంచార్జ్ తాసిల్దార్ మునివేలు అధ్యక్షతన రెవిన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ప్రజల దగ్గర నుంచి అర్జీలు రీ సర్వే కోసం 25 అప్లికేషన్లు, మోటేషన్ అప్లికేషన్లు 6 మొత్తం 31 వచ్చినట్లు వీఆర్వో రఘు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకుడు కల్యం తిప్పే స్వామి, మండల సర్వేయర్ రవితేజ, టీడీపీ నాయకులు పరమేశ్వర, బంక పరమేశ్వర, తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఎంపీవీ వైరస్‌పై ఆందోళన వద్దు

▸▸ మొదటి పేజీ తరువాయి

చేశారన్నారు. వ్యాధి బారిన పడిన వారిని త్వరగా గుర్తించి వారిని ఐసోలేషన్ లో ఉంచడానికి చర్యలు చేపడతామని, జనసాంద్రత ఎక్కువ ఉన్న ప్రదేశాలలో కరోనా సమయంలో పాటించిన జాగ్రత్తలను ఇప్పుడు కూడా పాటించాలన్నారు. ప్రతి ఒక్కరు మాస్కులు ధరించాలని, చేతులు తరచూ శుభ్రం చేసుకోవడం అలవాటు చేసుకోవాలన్నారు. తరచూ కళ్ళు, ముక్కు, ముఖం, మూతి తదితర వాటిని రుద్దకుండా చూసుకోవాలని, ప్రతి ఒక్కరు  శానిటైజర్ వాడాలన్నారు. దగ్గు జలుబు బారిన పడి ఇబ్బంది పడేవారు దగ్గిన వెంటనే గాలిలో వచ్చే బిందువుల ద్వారా వ్యాధి ప్రభలే అవకాశం ఉందన్నారు. దగ్గు జలుబు ఉన్నవారు దగ్గుతున్నప్పుడు చేతులు లేదా రుమాలు అడ్డం పెట్టుకోవాలన్నారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ఏరియా ఆసుపత్రి, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి, ప్రభుత్వ జనరల్ ఆస్పత్రుల లో ఈ  కేసులకు ఎలాంటి చర్యలు చేపట్టాలని అంశాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ప్రతి ఆసుపత్రిలోనూ అవసరమైన ఏర్పాట్లను చేయడం జరిగిందన్నారు. చిన్నపిల్లలు లేదా 60 సంవత్సరాలు పైబడిన వారిలో ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే చికిత్సలు అందించడం జరుగుతుందన్నారు. అవసరాన్ని బట్టి వారిని అడ్మిట్ చేసుకోవడం జరుగుతుందని, ప్రతి ఆసుపత్రిలో ఆక్సిజన్ సిలిండర్స్ సిద్ధంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచించడం జరిగిందన్నారు. అన్ని ఆసుపత్రులలో ఆక్సిజన్ సిద్ధంగా ఉందన్నారు. దిగువ స్థాయిలో సిబ్బందిని అప్రమత్తం చేయడం జరిగిందని, అన్ని ఆసుపత్రిలో అవసరమైన బెడ్స్ సిద్ధంచేయడం జరిగిందన్నారు.

## రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోండి

▸▸ మొదటి పేజీ తరువాయి

తమ సమస్యలు క్షేత్రం స్థాయి లో పరిశీలించి సమస్య పరిష్కారించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ శ్రీలత, విఆర్వో రాజేష్, దేవాదాయ శాఖ ఆధికారులు, రెవిన్యూ సిబ్బంది, సర్పంచ్ చంద్ర, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ చౌదరి, కృష్ణ రావు, వీరాంజినేయులతో పాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చూడి గొర్రెలకు సీమంతం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నరసాపురం గ్రామంలో పశువైద్యాధికారి డాక్టర్ రమేష్ ఆధ్వర్యంలో, విర్ బాక్ కంపెనీ వారి సహకారంతో చూడి గొర్రెలకు సీమంతంచేయడం జరిగింది. అనంతరం గ్రామంలో 12మంది గొర్రెల కాపరులతో అవగాహన కార్యక్రమం నిర్వహించి చూడు గొర్రెల నిర్వహణ మరియు పోషణ గురించి పశువైద్యాధికారి మాట్లాడుతూ గొర్రెల్లో గర్భవధి కాలం 150 నుండి 152 రోజులు ఉంటుందని, చివరి మూడు నెలల్లో సరైన పోషక పదార్థాలు మరియు నట్టల నివారణ మందులు వాడినచో గొర్రె పిల్లలు మరియు తల్లి గొర్రె చాలా ఆరోగ్యంగా పెరుగుతాయని, పుట్టిన పిల్లలు యొక్క శరీర బరువు 3 నుంచి 5 కేజీల వరకు వస్తుందని కాపర్లకు అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా విర్బాక్ కంపెనీ వారు ఒక్కొక్క కాపరి కి సంబంధించిన 5 గొర్రెలను ఎంచుకొని మొత్తం 60 చూడు గొర్రెలకు, మూడు నెలల పోషణ నిర్వహణకు అవసరమైన బ్రోటోన్ ఎస్ మరియు గ్రోవిప్లెక్స్ ఎస్ అనే టానిక్కులు మరియు ట్రైక్లమర్ అనే నట్టల నివారణ మందులు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. వీటితో పాటు విత్తన పొట్టేళ్ల యొక్క యాజమాన్యం మరియు గొర్రె పిల్లల్లో మరణాల శాతం ఎలా తగ్గించాలి అనే అంశాల మీద అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విర్బ్యాక్ కంపెనీ ప్రతినిధులు రీజినల్ మేనేజర్ ఓమ్ ప్రకాష్, ఏరియా మేనేజర్ రవికుమార్, తిరుపాలు రెడ్డి, పశుసంవర్ధక సహాయకులు కె.విజయ్ కుమార్, అటెండెంట్ రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఖర్మాసుపత్రి..

**- ఇలాంటి ఘటనలు రోజూ ఎన్నెన్నో..**

**- రోగుల బాధలు వర్ణనాతీతం - పట్టించుకునే నాథులు కరువయ్యారు**



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఖర్మాసుపత్రి.. గా దర్శనమి స్తోంది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి అత్యంత బాధలతో వచ్చేవారు ఇలాంటి కష్టాలను దాటితే తప్ప వారికి వైద్యం అందించడంలో తీవ్ర నిర్లక్ష్యం కంటికి కనిపించినట్లు కనిపిస్తుంది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి దాతలు ప్రజాప్రతినిధులు ఎంతో మది తమ సహకారాలను అందిస్తున్న ఇక్కడి రోగులకు మాత్రం వాటి సేవలు కరువయ్యాయి. వృద్ధులు వీల్ చైర్, స్ట్రెచర్ లేక తీవ్ర అవస్థలు పడుతున్నారు. సంధ్యా సమయంలో రాత్రి సమయాలలో కనీసం వాటి జాడ కూడా కనిపించదు. తగినన్ని వీల్ చైర్లను, స్ట్రెచర్ లను సమకూర్చాల్సిన అధికారులు కేవలం నివేదికలలో మాత్రమే వాటి వ్యవహారం ఉంటుంది తప్ప ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయింది. వీటిని పర్యవేక్షించాల్సిన అధికార యంత్రాంగం కార్యాలయాలను దాటి రాకపోవడంతో ఈ వ్యవహారం రోజువారి తంతుగా మారింది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి పేద రోగులే దిక్కుగా మారిన పరిస్థితుల్లో ఇప్పటికైనా అధికారులు చొరవ చూపి తమ మొద్దు నిద్రను వీడి ఇలాంటి వ్యవహా రాలు కనుమరుగయ్యేలా చూడాల్సిన కనీస బాధ్యతను గుర్తుంచుకోవాలని కోరుతున్నారు. వారి వ్యవహారంతో ప్రస్తుత కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతోనే అధికార యంత్రాంగం మొద్దు నిద్రతో ఉందని ప్రజలు భావిస్తున్నారు.

# శ్రీ కృష్ణదేవరాయ ఉద్యాన కళాశాలను సందర్శించిన పివికెకె విద్యార్థులు..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** అనంతపురం పట్టణంలోని పివికెకె కళాశాలలో పీజీ బొటని చదువుతున్న మొదటి సంవత్సరం విద్యార్థులు అలమూరులోని శ్రీ కృష్ణదేవరాయ ఉద్యాన కళాశాలని సందర్శించి ఈ కళాశాలలో ఉన్న జెనెటిక్స్ అండ్ ప్లాంట్ బ్రీడింగ్, ప్లాంట్ ఫిజియాలజీ,ప్లాంట్ బయో టెక్నాలజీ , పాథలజీ ప్రయోగశాలలో ఉన్న పరికరాలు, వాటికి వాడే విధానాల గురించి తెలుసుకున్నారు. జెల్ ఎలక్ట్రోఫోరెసిస్, బ్యాక్టీరియల్ కల్చర్, యువి స్పెక్ట్రో ఫోటో మీటర్ తదితర అంశాలపై అవగాహన ఉన్న కళాశాలలో సహాయ ఆచార్యులు గా పనిచేస్తున్న డాక్టర్. ఎ. అరవింద, డాక్టర్. పూర్ణిమ, డాక్టర్. శివరూప్, డాక్టర్. రంజిత్, డాక్టర్. సౌమ్య వీటి గురించి సంక్షిప్తంగా విద్యారిని, విద్యార్థులకు తెలియచేశారు. నిత్యం తరగతి గదిలో పరికరాల గురించి చెప్తే వినే వాళ్ళమే కానీ ప్రత్యక్షంగా కళ్ళతో చూసింది లేదన్నారు. ఈ కళాశాలని సందర్శించడం వల్ల మాకు ఈ పరికరాల గురించి ఒక పూర్తి అవగాహన ఏర్పడిందని, ఈ కళాశాలలోకి అనుమతి ఇచ్చిన కళాశాల అసోసియేట్ డీన్, డాక్టర్. ఎన్.నారాయణ రెడ్డి కి ధన్యవాదాలు తెలియచేశామని విద్యార్థులు తెలిపారు.

# భూసార పరీక్షలతో అధిక దిగుబడి

**విడపనకల్లు మండల వ్యవసాయ అధికారి హెచ్ పెన్నయ్య**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా రైతులు భూసార పరీక్షలు చేయించుకుంటే అధిక దిగుబడి పొందేందుకు అవకాశం ఉంటుందని ఏడిఏ పద్మజ, మండల వ్యవసాయ అధికారి హెచ్. పెన్నయ్య తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని విడపనకల్లు మండలం వేల్పుమడుగు, మాలాపురం గ్రామాలలో మంగళవారం మండల వ్యవసాయ అధికారి హెచ్. పెన్నయ్య ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా పప్పు శనగ పొలాలను సందర్శించి రైతులకు యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. అదేవిధంగా కందులు నిల్వ చేసుకునే పద్ధతులను వివరించారు. కందుల దిగుబడులను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్మేందుకు రైతులు తమ పంటల వివరాలను సంబంధిత రైతు సేవా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. ఎరువుల యాజమాన్య పద్ధతులు, మట్టి నమూనా పరీక్షల ఆధారంగా నేల సారాన్ని కాపాడుకుని, పెట్టుబడి ఖర్చు తగ్గించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తిప్పయ్య, ఏఈఓ రాఘవేంద్ర, గ్రామ నాయకులు కుల్లాయి నాయక్, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

## జిల్లాలో రెవెన్యూ, భూమి సమస్యలు

# లేకుండా శ్రమపడి పనిచేస్తాం

**రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి**
**- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్**

**ఉరవకొండ మండలంలోని రేణిమాకులపల్లిలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** జిల్లాలో రెవెన్యూ మరియు భూమి సమస్యలు లేకుండా మంచి రెవెన్యూ, భూమి పరిపాలన అందిస్తామని, ఇందుకోసం శ్రమపడి పనిచేస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, స్పష్టం చేశారు. మంగళవారం ఉరవకొండ మండలంలోని రేణిమాకులపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గతంలో 1910 నుంచి 1925 వరకు బ్రిటిష్ వారు 15 ఏళ్ల పాటు భూముల సర్వే చేయడం జరిగిందని, మళ్లీ వందేళ్ళ అనంతరం ఇప్పుడు వాటిలో నెలకొన్న లోపదోషాలను సరిదిద్దడానికి రీ సర్వే చేస్తున్నామన్నారు. ఆధునిక టెక్నాలజీ, డ్రోన్ ద్వారా సర్వే చేస్తున్నామన్నారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి నోటీసులు వచ్చినా రైతులు జాగ్రత్తగా పెట్టుకోవాలని, అది రైతులకే మంచిదన్నారు. తర్వాత సర్వే కి వచ్చినప్పుడు అధికారులు కొలతలలో ఉన్న సమస్యను తేలుస్తారని, అప్పుడు సర్వేయర్ భూమి యొక్క సరిహద్దులను గీస్తారని, అది ఫైనల్ అన్నారు. . రీ సర్వే నేపథ్యంలో రాబోయే కొన్ని నెలలు రైతులు వారి పొలాల దగ్గర ఉండి జాగ్రత్తగా చూసుకోవాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. ఆర్ఎస్డిటి ఫైనల్ చేసిన తర్వాత భూమి విస్తీర్ణం ఎంత ఉంటే అంతేనని, అందులో ఏమీ మార్పు లేదని, ఆ తర్వాత వెళ్లాలనుకుంటే విజయవాడ, అమరావతికి వెళ్లాలని, అక్కడ ఒక కోర్టు ఉంటుందని, అక్కడ దాకా వెళ్లాలన్నారు. రైతులు ఎవరు ఇబ్బంది పడకూడదని చాలా పకడ్బందీగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని, రెవెన్యూ సదస్సులపై ప్రతివారం తాను సమీక్ష నిర్వహిస్తున్నానని, ప్రతి రెవెన్యూ అధికారి సీరియస్ గా పని చేయాలని చెప్పామన్నారు. మండలానికి తహసిల్దార్, మండల ప్రత్యేక అధికారి ఉంటారని, ప్రతి నియోజకవర్గానికి ఒక డిప్యూటీ కలెక్టర్ ని ఏర్పాటు చేయడం జరిగిందని, అర్జీలను ర్యాండంగా వెరిఫికేషన్ చేయడం జరుగుతుందన్నారు. రెవెన్యూ సదస్సులలో రైతులతో అధికారులు బాగా మాట్లాడుతున్నారా, అన్ని సమస్యలు తెలుసుకుంటున్నారా, సమాధానం ఇస్తున్నారా అనేది కూడా తాను తనిఖీ చేస్తున్నామన్నారు. సమస్యలు పెద్ద సంఖ్యలోనే ఉన్నాయని, వాటిని ప్రొసీజర్ లోనే పరిష్కరించేందుకు ముందుకు వెళ్తామని, సమస్యల పరిష్కారానికి కొంత సమయం పట్టినా రైతులు దగ్గరుండి వాటిని పరిష్కరించుకోవాలన్నారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన అర్జీలకు రసీదులు ఇవ్వాలని, అర్జీని ఆన్లైన్ చేయాలని, అర్జీలలో రైతుల ఫోన్ నెంబర్లను కరెక్ట్ గా ఇవ్వాలన్నారు. రైతులు ఇచ్చిన ఫోన్ నెంబర్ కి రెవెన్యూ అధికారులు ఫోన్ చేస్తారని, జిల్లా కలెక్టరేట్ లో ఒక బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, వారు ర్యాండంగా ఫోన్ చేసి తహసిల్దార్ లు కరెక్ట్ గా పని చేశారా, మీరు ఇచ్చిన అర్జీని చదివి దానికి అదే సరైన పరిష్కారం చేశారా లేదా అడిగి తెలుసుకుంటారని, అధికారులకు కూడా అవగాహన కొరత ఉంటే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రైతులకు కూడా అవగాహన కొరత ఉంటే దానిని అర్థం చేసుకునేలాగా తెలియజేస్తామని, ఇది ఎంతో ముఖ్యమన్నారు. తల్లిదండ్రులు మీ పిల్లలకు ఆస్తిని సమానంగా రాసి ఇవ్వాలని, అప్పుడు ఎలాంటి ఇబ్బంది ఉండదన్నారు. గ్రామంలో గ్రామ పెద్దలు, అధికారులు, కుల, ఇంటి పెద్దలు ఉన్నారని, భూమి అనేది మీ యొక్క సంపద అని, గ్రామ సంపదని, భూమిలో పంట వేస్తున్నారు, అన్నం, డబ్బు ఇస్తోందని, భూమిని బాగా పెట్టుకోవాల్సిన బాధ్యత మీపై కూడా ఉందన్నారు. భూమికి సంబంధించిన కాగితాలు ఖచ్చితంగా ఉండాలని, ఎన్నేళ్ల నుంచి భూమిని సాగు చేస్తున్న కాగితాలు అనేది చాలా ముఖ్యమన్నారు. ఇంటి స్థలం ఉన్నా ఇంటి హక్కు పత్రాలు కూడా ఉండాలన్నారు. జిల్లాలో ఎక్కువ మందికి పొసిషన్ సర్టిఫికెట్లు ఇవ్వాలన్నారు. రాబోయే రోజులలో లేనివారికి స్మశాన వాటికలు కూడా ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో రెవెన్యూ మరియు భూమి సమస్యలు లేకుండా మంచి రెవిన్యూ భూమి పరిపాలన అందరికీ అందిస్తామన్నారు. అనంతరం రైతులు, ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఇంటి హక్కు పత్రాలను 10 లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కెఆర్పిసి డిప్యూటీ కలెక్టర్ తిప్పేనాయక్, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, తహసీల్దార్ మహబూబ్ భాష, ఎంపిడిఓ రవిప్రసాద్, స్థానిక నాయకులు దేవినేని పురుషోత్తం, రేగటి నాగరాజు, రైతులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## మామిడి సాగులో మేలైన దిగుబడి కోసం అవగాహన



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మామిడి సాగులో మేలైన దిగుబడి కోసం రైతులకు అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. మండల పరిధిలోని అపిలేపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ హసినబి ఆథావులా అధ్యక్షతన రైతు భరోసా కేంద్రంలో మామిడి సాగులో ఆధునిక పద్ధతులపై అధిక దిగుబడి పొందడంపై రైతులకి అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైనా కృషివిజ్ఞాన కేంద్రం సైంటిస్ట్ యుగంధర్ మాట్లాడుతూ మామిడి సాగులో సస్యరక్షణలో భాగంగా మంచిపూత రావాలంటే చేపట్టాల్సిన పిచికారి, కాసినపూత పూర్తిగా నిలబడాలంటే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన అధికారి గౌసియా, రైతుభరోసా కేంద్రఅధికారి గణేష్, శాంతి, ఆర్డీటీ ఫీల్డ్ అసిస్టెంట్ ఓబులపతి అనేకమంది రెత్తులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా ప్రాథమిక గొర్రెల సహకార సంఘం ఎన్నికలు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని హనిమిరెడ్డిపల్లి గ్రామం నందు కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రాథమిక గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం ఎన్నికల అధికారి కళ్యాణదుర్గం మండల పశువైద్యాధికారి డాక్టర్ పి మంజునాథ్ హనిమిరెడ్డిపల్లి గ్రామం లో మంగళవారం ప్రాథమిక గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం సభ్యులతో సమావేశం ఏర్పరిచి ఎన్నికలు నిర్వహించడం జరిగింది. సంఘం అధ్యక్షులుగా తిప్పన్న, ఉపాధ్యక్షులుగా శ్రీరాములుమరియు ఐదుగురు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు అని ఎలక్షన్ అధికారి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణ అధికారులుగా బెలుగుప్ప మండల పశువైద్యాధికారి డాక్టర్ రమేష్, గుమ్మగట్ట మండలం పశువైద్య అధికారి డాక్టర్ నవీన్ కుమార్ మరియు పశుసంవర్ధక సహాయకులు ఎర్రి స్వామి హాజరయ్యారు.

## నేడే తగ్గుపర్తి గ్రామంలో రీ సర్వే పై అవగాహన సదస్సు : తహశీల్దార్ షర్మిల



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తగ్గుపర్తి గ్రామంలో బుధవారం రీ సర్వే పై అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహిస్తామని తహసిల్దార్ షర్మిల తెలిపారు. మండలంలో గ్రామాలలో ఈ నెల 20వ తేదీ నుండి రీ సర్వే కార్యక్రమం జరుగుతాయని రీ సర్వే జరుగుగ్రామం నందు గ్రామ సభలు జరిపి మరియు ర్యాలీ ద్వారా ప్రజలకు రీ సర్వే యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడం జరుగుతుందని, మరియు ప్రతి గ్రామం లో రీ సర్వే కొరకు నాలుగు బృందాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ప్రతి బృందం కూడా ప్రతిరోజు 20 ఎకరాలు మాత్రమే సర్వే చేస్తారని సర్వే చేయుటకు వచ్చే ముందు సంబంధిత రైతులకు నోటీసులు ద్వారా సమాచారం అందించబడుతుందని సర్వే సమయంలో రైతులందరూ తమ హక్కు పత్రాలుతో హాజరై రీసర్వేకు సహకరించవలసిందిగా తహసిల్దార్ కోరడమైనది.

## ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం డైరీ, కాలమాని ఆవిష్కరణ




**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం అనంతపురం జిల్లా శాఖ డైరీని కాలమాని (క్యాలెండర్)ని అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో మంగళవారం ఏడి కృష్ణయ్య, ఏసి గోవింద నాయక్, సూపరింటెండెంట్ లు ఆదినారాయణ, సరళ, డిసిఈబి సెక్రెటరీ గంధం శ్రీనివాసులు సమక్షంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆపస్ రాష్ట్ర గౌరవ సలహాదారులు వెంకటేశ్వర ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి రాజేంద్రప్రసాద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నారాయణస్వామి, జిల్లా అధ్యక్షులు కళ్యాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రిస్వామి, మహిళా కార్యదర్శి మంజుశ్రీ, ఉపాధ్యక్షులు పిఎస్పీ నాయుడు,జిల్లా కార్యదర్శి ఆదిశేషు,కార్యవర్గ సభ్యులు వరదరాజులు,చక్కెరప్ప, రమేష్ ,సురేష్, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ నందినేని దేవప్రసాద్

# మృతదేహం వైద్య కళాశాలకు దానం

**- జెమినీ ప్రసాద్ దేహదానం స్ఫూర్తిదాయకం**
**- మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎస్ మాణిక్యరావు**



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** సుమారు అర్థ శతాబ్ద కాలం తన అక్షరాలతో సీనియర్ జర్నలిస్టుగా అనంత ఖ్యాతికి సేవలందించిన సీనియర్ జర్నలిస్ట్ నందినేని దేవప్రసాద్ (జెమిని ప్రసాద్) ఆకస్మిక మరణం చెందగా తన దేహాన్ని మెడికల్ కళాశాల లోని అనాటమి డిపార్ట్మెంట్ కు వైద్య కళాశాల విద్యార్థుల మానవ అంతర్ నిర్మాణ శాస్త్ర అధ్యయనం కోసం అందించారు. అన్ని దానాలలో కెల్లా దేహదానం చాలా గొప్పదని, ఎంతో మంచి మనసు ఉంటే తప్ప అంత గొప్ప పని సాధ్యం కాదని, తన అక్షరాలతో ఎంతోమంది యువ జర్నలిస్టులకు జ్ఞానం అందించిన ప్రసాద్ నేడు వైద్య విద్యార్థులకు జ్ఞానం అందించడానికి తన మరణానంతరం తన దేహాన్ని వైద్య కళాశాలకు అప్పగించమనడం గొప్ప స్ఫూర్తిదాయక విషయం అని మెడికే కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎస్ మాణిక్యరావు తెలిపారు. దేహాన్ని అప్పగించగా దానిని అనాటమీ శవాల గదిలో దాచి ఉంచారు. శవ ప్రమాణాలను పాటిస్తూ వైద్య విద్యార్థులు ఆ దేహాన్ని అధ్యయనం చేస్తారని ప్రిన్సిపాల్ తెలిపారు. మెడికల్ కళాశాలకు దేహాన్ని అప్పగించినందుకు ప్రిన్సిపాల్ డాక్టర్ మాణిక్యరావు సీనియర్ జర్నలిస్టులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజలు మెచ్చేలా జిల్లా కలెక్టర్ పనితీరు

**- ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బిసిఆర్ దాస్**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్** : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పనితీరు జిల్లా ప్రజలు మెచ్చేలా ఉందని ఎమ్మార్పీఎస్ నియర్ నాయకులు బిసిఆర్ దాస్ కొనియాడారు. మంగళవారం ఆయన జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ను కలిసి పుష్పగుచ్చాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బీసీ అర్ దాస్ మాట్లాడుతూ 2025 సంవత్సరానికి సంబంధించి ఎస్సీ, ఎస్టీలకు హితోదికమైన సేవలు అందించాలని, ఇప్పటికే, గ్రామాలలో జిల్లా కలెక్టర్ బాగా స్పందిస్తున్నారని, పని విధానంలో ఏ అధికారిగానీ బాధితులని తిప్పుకోవద్దని అధికారు లను ఆదేశిస్తున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్ 2025 సం. లో కూడా ఇదే విధంగా పని చేసి ప్రభుత్వానికి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాలరాయుడు, సప్లేయర్స్ శివ, వీడియో శివ, రాయుడు, నాగేంద్ర, కుమార్ లు ఉన్నారు.

# నేడు కేంద్ర బృందం మండల పర్యటన

తాడిమర్రి. మేజర్ న్యూస్ : తాడిమరి మండలంలో క్రరీఫ్ 2024 సీజన్ లో తీవ్ర వర్షాభావం వల్ల తాడిమర్రి మండలంలో తీవ్ర కరువు మండల%శీ%గా ప్రకటించడం జరిగిందని మండల మండల వ్యవసాయాధికారిణి రమాదేవి ఓ ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేడు కేంద్ర బృందం తాడిమరి గ్రామం అలాగే తాడిమర్రి మండలం నందు నష్టపరిహారం అంచనా గురించి పర్యటించడం జరుగుతుందని, తొలుత తాడిమరి మండల కేంద్రం నందు దర్గా సమీపంలో జొన్న ఉలవ పంటలను సందర్శించి పంట దిగుబడి పరిస్థితులను రైతులను అడిగి తెలుసుకోవడం ఉంటుందని, అలాగే సమావేశం నిర్వహణ తదుపరి రైతు సేవా కేంద్రం నందు ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం జరిగిందని ఈ ఫోటో ఎగ్జిబిషన్ కేంద్ర బృందం సందర్శించడం జరుగుతుందని తెలిపారు.

# యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

అగళి మేజర్ న్యూస్: స్థానిక మండల విద్యాశాఖ అధికారి కార్యాలయము నందు మంగళవారం ఎంఈఓ 2 చంద్రశేఖర్ నాయుడు చేతుల మీదుగా యూటీఎఫ్ నూతన సంవత్సరం 2025 క్యాలెండర్లు, వాల్ పోస్టర్లు ఆవిష్కరణ చేశారు. ఈ నూతన సంవత్సరం ఉపాధ్యాయులకు శుభ లాభ విద్యాదాయక సంవత్సరం గా ఉండాలని చంద్రశేఖర్ నాయుడు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యు టి ఎఫ్ మండల అధ్యక్షులు ఎం ఎస్. ప్రభు రాజు, ప్రధాన కార్యదర్శి మాచర్ల శివశంకర్, యుటిఎఫ్ నాయకులు సి. హరికృష్ణ, ఉపాధ్యాయులు భరత్, కే.జే. హరికృష్ణ, షబ్బీర్ వలి, నాగేంద్రబాబు, రాజు, అటెండర్ రవి, ఐ ఆర్ టి తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.




# కార్మికులకు ఈఎస్ఐ, పిఎఫ్ చెల్లించని కాంట్రాక్టర్‌ను బ్లాక్ లిస్టులో ఉంచాలి..

**- ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జె.రాజారెడ్డి**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి, సూపర్ స్పెషాలిటీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు, సెక్యూరిటీ గార్డులకు సక్రమంగా ఈఎస్ఐ, పీఎఫ్ సొమ్ము చెల్లించని కాంట్రాక్టర్ ను బ్లాక్ లిస్టులో ఉంచాలని ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జే రాజారెడ్డి డిమాండ్ చేశారు. నగరంలో ఐఎంఎ హాలు లో ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ సమావేశం జిల్లా కోశాధికారి వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రాజారెడ్డి హాజరై మాట్లాడుతూ కార్మికుల శ్రమను దోచుకుంటున్న కాంట్రాక్టర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. నగరంలో ప్రభుత్వ హాస్పిటల్లో, మెడికల్ కళాశాలలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్లో పనిచేసే శానిటేషన్,సెక్యూరిటీ గార్డుల వేతనాలను పెంచాలని, ఈ ఎస్ ఐ, పీఎఫ్ సొమ్మును కార్మికుల ఖాతాల్లో చెల్లించని కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సమాన పనికి సమాన వేతనం ఇవ్వాని,కనీస వేతనం రూ. 26వేలకు పెంచాలని, కార్మికులకు పని ఒత్తిడి పనిచేసేందుకు అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. మహిళలకు సంవత్సరానికి అదనంగా 15 రోజులు వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని, రాష్ట్రవ్యాప్తంగా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని భవిష్యత్తులో ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించడం నెల నెల ఖచ్చితంగా 1 వ తేదీన కార్మికులు ఖాతాలో జీతాలు జమ చేయాలి,లేని పక్షంలో కాంట్రాక్టర్లపై ప్రత్యేక ఉద్యమానికి శ్రీకారం చుడతామని హెచ్చరించారు. అనంతరం నగర నూతన కమిటీని ఎన్నుకున్నారు. నగర అధ్యక్షులుగా జ జి.చిరంజీవి, నగర ప్రధాన కార్యదర్శిగా వెంకటేష్, గౌరవ అధ్యక్షులుగా వికె కృష్ణుడు, ఉపాధ్యక్షులు పామీద, ధనలక్ష్మి,అంజలి, సహాయ కార్యదర్శులు రేష్మ, వన్నూరు స్వామి, రామాంజనమ్మ కమిటీ సభ్యులుగా 19 ఏకగ్రీవంగా అనుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్, నగర అధ్యక్ష,కార్యదర్శులు జి.చిరంజీవి , వీకే కృష్ణుడు , మెడికల్ యూనియన్ జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు శ్రీనివాసులు ,మనోహర్ , జిల్లా నాయకులు నల్లమ్మ,శోభ, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థులకు దుస్తులు, నోటు పుస్తకాలు




పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : పుట్టపర్తి మండల పరిధిలోని పెడపల్లి ఉన్నత పాఠశాలలో వివిధ రంగాలలో ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులకు బట్టలు, నోటు పుస్తకాలను ప్రధాన ఉపాధ్యాయుడు పంపిణీ చేశారు. ప్రతినెల ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బిగ్ హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలను ఇతర వస్తువులను అందజేస్తూ ఉంటారు. ఇదే క్రమంలో మంగళవారం పేడపల్లి ఉన్నత పాఠశాలలో నవంబర్- డిసెంబర్ నెలకు సంబంధించిన 20 వేల రూపాయలు తో 15 మంది విద్యార్థులకు రెండు జతలు చొప్పున బట్టలను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం రమామని, సైన్సు ఉపాధ్యాయుడు చెన్న కృష్ణారెడ్డి, ఉపాధ్యాయుల గోపాలరావు, సోమశేఖర్ రాజు, శేఖర్ రెడ్డి ,బాలాజీ, సుగుణమ్మ ,రామమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఉద్యోగులకు ఎంప్లాయ్ హెల్త్ స్కీం ద్వారా వైద్య సేవలు

కదిరి టౌన్, మేజర్ న్యూస్ : ప్రభుత్వంలోకి విలీనం కాబడిన ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులకు ఎలాంటి వైద్య సౌకర్యం లేదు. ఈ విషయాన్ని నేషనల్ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.రమణా రెడ్డి, ప్రధాన కార్యదర్శి వై.శ్రీనివాసరావు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి క్రిష్ణబాబును కోరగా, మంగళవారం జి.వో నెంబర్ 1 విడుదల చేశారు. ఈమేరకు 2020 జనవరి 1 నుంచి పదవీ విరమణ పొందిన ఆర్టీసీ ఉద్యోగి, భార్య ఈ వైద్య సౌకర్యం ఆర్టీసీ ఆసుపత్రులు, ఎంప్లాయ్ హెల్త్ ఎంపానెల్ ఆసుపత్రి నుండి కూడా పొందవచ్చు. ఇంతటి సౌకర్యం కల్పించిన ముఖ్య కార్యదర్శి క్రిష్ణబాబు ను మంగళవారం కదిరి డిపో నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడి ఎన్.వి.రమణ, ట్రెజరర్ లక్ష్మీనారాయణ సచివాలయం లో సన్మానించారు.



# పాఠశాల గదులకు మరమ్మతులు చేయిస్తాం

**- లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమ నందన్**

లేపాక్షి, మేజర్ న్యూస్ : లేపాక్షి మండల పరిధిలో ఓరియంటల్ జిల్లా ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షా సమయానికల్లా



విద్యార్థులకు ఉపయోగపడే షెడ్ గది మరమ్మతి పనులను పూర్తి చేస్తామని లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమా నందన్ తెలిపారు. ఎన్నో రోజులుగా ఆ గది కూలడానికి సిద్ధంగా ఉండడంతో విద్యార్థులకు ఉపయోగకరంగా ఉన్న షెడ్డును నూతనంగా నిర్మించే వాళ్ళని పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయ సిబ్బంది చైర్మన్ కు తెలపడంతో దీనిపై స్పందించిన ఆయన పాఠశాలలోని షెడ్ గదిని సందర్శించి ఆ మనుమతుల నిర్మాణానికి అయ్యే ఖర్చును కాంట్రాక్టర్ ద్వారా తెలుసుకొని పూర్తి చేస్తామన్నారు. అయితే ఈ మరుమతి నిర్మాణ పనులకు లక్ష 25 వేల రూపాయలు ఖర్చు అవుతుందని తెలిపారు. సౌకర్యం కోసం తమ తల్లి ఆశీస్సులతో కరణం రమామని ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చీఫ్ సెక్రటరీ విజయానంద్‌ను కలిసిన మాజీ మంత్రి పల్లె



పుట్టపర్తి మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయ నంద్ ను మాజీ మంత్రి పల్లె రఘునా థ్ రెడ్డి మర్యాదపూర్వ కంగా కలిశారు. మంగళవారం విజయ వాడలోని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఛాంబర్ లో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి విజయా నంద్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి లో అగ్ర భాగాన నిలవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. వెనుకబడిన ఉమ్మ డి అనంతపురం జిల్లా అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తగిన సహాయ సహకారాలు అందిస్తున్నారని,మీతో పాటు అధికార యంత్రాంగం అదే స్ఫూర్తితో రాష్ట్ర అభివృద్ధికి, ఉమ్మడి అనంతపురం జిల్లా సమగ్ర అభివృద్ధికి తగిన తోడ్పాటు నివ్వాలని కోరారు.

# కేర్ క్యూర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో మెగా వైద్యశిబిరం

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** బడుగు బలహీన వర్గాల పేద ప్రజలు ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో ఆరోగ్యపరంగా ఎన్నో వ్యాధులకు గురి అవుతున్నారని ప్రజా ఆరోగ్యమే కేర్, క్యూర్ ఆస్పత్రి లక్ష్యం అని స్థానిక మేజర్ పంచాయతీ సర్పంచ్ గంగాదేవి నరసింహమూర్తి, వైసీపీ సీనియర్ నాయకులు రమాకాంత్ రెడ్డి, టిడిపి సగర ఉప్పర కుల రాష్ట్ర డైరెక్టర్ బోరు గోపాల్, అశ్వర్థ నారాయణ పేర్కొన్నారు. అనంతపురం కు చెందిన కేర్ అండ్ క్యుర్ ఆసుపత్రి వారి సౌజన్యంతో ఉచిత మెగా హెల్త్ క్యాంప్, స్థానిక పాత ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుండి అనూహ్య స్పందన లభించింది. ఈ హెల్త్ క్యాంప్ కు ముఖ్య అతిథిగ విచ్చేసిన స్థానిక సర్పంచ్ గంగాదేవి నరసింహమూర్తి వైద్యులతో పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఏ పరిక్షలు నిర్వహిస్తున్నారు. రోగులు ఏఏ సమస్యలు చెబుతున్నారని అడిగారు. ఈ సందర్భంగ ఆమే మాట్లాడుతు గ్రామీణ ప్రాంతాల్లో ఇటువంటి మంచి కార్యాన్ని నిర్వహించడం పరీక్షలు నిర్వహించిన రోగులకు వారికి సంబంధించిన మందులు సరఫరం చేయడం



ఆరోగ్యంగా ఉండాలని కోరుకోవడం హర్షించదగ్గ విషయమని, సమాజంలో పేద ప్రజలకు ఉచితంగ వైద్య సేవలు అందించాలని ఇటువంటి సామాజిక బాధ్యత చేపట్టిన బిగ్ టీవికి అభినందనలు తెలియజేశారు.

# ముక్కోటి ఏకాదశి వేడుకలకు భక్తాదులు తరలిరండి

**- ఆలయ ఈవో వెంకటేశులు**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో ఈ నెల 10వ తేదీన ముక్కోటి ఏకాదశి వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో వెంకటేశులు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశి వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని, తదుపరి ఈనెల 13వ తేదీన ఉదయం 10 గంటలకు ఆలయంలో శ్రీ గోదాదేవి వారల కళ్యాణ మహోత్సవ వేడుకలు కూడా అంగరంగ వైభముగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా ధర్మవరం ఎమ్మెల్యే, మంత్రి సత్య కుమార్ యాదవ్, ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి పాల్గొంటారని తెలిపారు. కళ్యాణోత్సవ వేడుకలు శాశ్వత దాతల చందా సహకారంతో



నిర్వహించడం పట్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు. ముక్కోటి ఏకాదశికి విరాళంగా 50 వేల రూపాయలు పట్టు వస్త్రాలకు జింకా మణిమాల, జింకా రామాంజనేయులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ప్రసాద వినియోగ దాతలుగా కీర్తిశేషులు చెన్నం శెట్టి లక్ష్మీ దేవమ్మ కీర్తిశేషులు చెన్నం శెట్టి నాగభూషణముల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు చెన్నం శెట్టి నాగరత్నమ్మ, చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్ వ్యవహరిస్తారని తెలిపారు. ఆలయ అర్చకులు కోనేరాచార్యులు, మకరంద బాబు ,భాను ప్రకాష్ ప్రత్యేక పూజలను వేదమంత్రాలు మంగళ వాయిద్యాలు నడుమ నిర్వహిస్తారని తెలిపారు. వైకుంఠ ఏకాదశి పాలక మండలిగా అడహక్ కమిటీ చైర్మన్ చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాదు, కమిటీ సభ్యులు నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. కావున భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ వేడుకలను విజయవంతం చేయాలని వారు తెలిపారు.

# ధర్మవరం చెరువు కింద ప్రధాన కాలువ పూడికతీత పనులు పూర్తి

**-పరిటాల శ్రీరామ్ చొరవతో వరి నాట్లు ప్రారంభించిన రైతులు**

**-దాదాపు వెయ్యి ఎకరాల పైబడి చెరువు క్రింద భాగంలో వరి సాగుకు సిద్ధమైన రైతులు**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ చొరవతో ధర్మవరం చెరువు ఆయకట్టు కింద ఉన్న రైతులు వరి నాట్లు ప్రారంభించారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో ఐదేళ్లుగా ధర్మవరం చెరువులో నిండుకుండలా నీరు ఉన్న వరిసాగు చేయలేక ఇబ్బంది పడిన రైతులు పరిటాల శ్రీరామ్ చొరవతో ధర్మవరం చెరువు ఆయకట్టు కింద ఉన్నటువంటి ప్రధాన కాలువలను దాదాపు 30 రోజులు పాటు జెసిబిలతో పూడికతీత పనులు మొత్తం పూర్తిచేసి, ప్రధాన కాలువలు గుండా చెరువు నీరు ప్రవహించే విధంగా రైతులకు దోహదపడ్డారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ రైతులపై చూపించిన చొరవకు ధర్మవరం చెరువు ఆయకట్టు కింద ఉన్నటువంటి రైతులందరూ హర్షం వ్యక్తం చేశారు. గత 40 ఏళ్లుగా ధర్మవరం చెరువు ఆయకట్టు కింద ప్రధాన కాలువ పూడికతీత పనులు ఏ ఒక్కరు



పట్టించుకోకపోయినా పరిటాల శ్రీరామ్ తన అనుచర గణంతో ఎట్టి పరిస్థితుల్లోనూ చెరువు ఆయకట్టు కింద రైతులు ఈసారి వరి నాట్లు నాటి తీరాలని కృతనిశ్చయంతో చేపట్టిన కార్యక్రమం విజయవంతం కావడంతో రైతులు సంతోషం వ్యక్తం చేశారు.

## పాఠశాలల అభివృద్ధికి

# హెడ్మాస్టర్లే కీలకం

**-డీఈవో క్రిష్టప్ప.**

**ధర్మవరం మేజర్ న్యూస్:** పాఠశాలల అభివృద్ధికి హెడ్మాస్టర్లే కీలకము అవుతారని డిఇఓ కృష్ణప్ప తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని మండల విద్యాశాఖ అధికారి కార్యాలయానికి పర్యటనలో భాగంగా రావడం జరిగింది. ఈ సందర్భంలో శ్రీ సత్యసాయి జిల్లా హెడ్మాస్టర్ అసోసియేషన్ కమిటీ వారు డిఈఓ ని కలిసి పలు పాఠశాలల, హెడ్మాస్టర్ ల సమస్యలను వారికి వివరించారు. అనంతరం హెడ్మాస్టర్ అసోసియేషన్ నూతన సంవత్సరపు క్యాలెండర్ లు, డైరీ లను వారు విడుదల చేశారు. డీఈవో మాట్లాడుతూ క్యాలెండర్లు డైరీలు పాఠశాల ఉపాధ్యాయులకు హెడ్మాస్టర్లకు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి మరింత కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర కౌన్సిలర్ నాగార్జున, జిల్లా పరీక్షల విభాగం కార్యదర్శి భాస్కర్ రెడ్డి, జిల్లా హెచ్ఎం అసోసియేషన్ ఉపాధ్యక్షులు మనోజ్, స్థానిక హెడ్మాస్టర్లు రాంప్రసాద్, పద్మావతి, లక్ష్మీనారాయణ రెడ్డి, ధర్మవరం డివిజన్ నిర్వాహకులు గోపాలకృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



## నాయి బ్రాహ్మణ సంఘం నూతన కమిటీ ఏర్పాటు

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో నూతన నాయి బ్రాహ్మణ సంఘం ఏకగ్రీవంగా ఏర్పాటు చేసారు మంగళవారం స్థానిక వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద సమావేశమయ్యారు. ఈ సంద ర్భంగ



నూతన నాయి బ్రాహ్మణ కమిటిని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మనోహర్, ఉపాధ్యక్షులుగా నరసింహమూర్తి, కోశాధికారిగ కృష్ణమూర్తి, కార్యదర్శిగా అరవింద్, ఉప కార్యదర్శిగా మనోజ్ కుమార్ ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బాబయ్య, కుళ్ళాయప్ప, నారాయణస్వామి, శ్రీనివాసులు, సంజీవరాయుడు, అశ్వర్థప్ప, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## అనంత రియాల్టీ వారి ఆధ్వర్యంలో మెగా ముగ్గుల పోటీలు

**అనంతపురం మేజర్ న్యూస్:** అనంత రియాల్టీ అనంతపురం వారి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు జరగనున్నాయి. జనవరి 12 ఆదివారం అనంతగిరి మనీల క్రాస్ వద్దగల అనంతగిరి ఫార్మ్ క్లాస్ నందు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు అనంత రియాల్టీ మేనేజింగ్ డైరెక్టర్ సుబ్రహ్మణ్యం తెలియజేశారు. ఈ




సంబరాలలో ఆసక్తి గల మహిళలు ముందుగా నమోదు చేసుకోవాలని సూచించారు. బహుమతులు గెలుపొందిన వారికి మొదట, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేస్తూ పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి మెమోటోలను అందజేయనున్నారు. ముందుగా నమోదు చేయదలచిన వారు 77804 22692 నెంబర్కు సంప్రదించి రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు.

## ప్రభుత్వ భవనాలు వేలం

**బత్తలపల్లి మేజర్ న్యూస్:** జిల్లా పరిషత్ సంబంధించిన అద్దె భవనాలను మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో వేలంపాట నిర్వహించారు. మూడు రూములకు వేలంపాట నిర్వహించగా మొదటి రూమ్ 11 వేలకు, రెండవ రూము 26500 కు మూడవ రూము 23 వేలకు లబ్ధిదారులు వేలంలో దక్కించుకున్నారు. ప్రభుత్వం సూచించబడ్డ నియమాలను అనుసరించి దుకాణదారులను దుకాణం నిర్వహించాలని ఎంపీడీవో నరసింహులు నాయుడు సూచించారు. వేలంలో మొత్తం తొమ్మిది మంది డిడిలను తీసి పాల్గొనగా వారిలో ముగ్గురు రూములను దక్కించుకున్నారు.

## సంక్రాంతి పండుగ సందర్భంగా ఆటల పోటీలు

**-మంత్రి కార్యాలయ సిబ్బంది**

**ధర్మవరం మేజర్ న్యూస్:** రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ సత్య కుమార్ యాదవ్ ఆశీస్సులతో సంక్రాంతి పండగ సందర్భంగా ధర్మవరం నియోజకవర్గంలో ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు మంత్రి కార్యాలయ సిబ్బంది పేర్కొన్నారు. ఈ పోటీలు జనవరి 13 మరియు 14 తేదీలలో ధర్మవరం కాలేజీ గ్రౌండ్ లో నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో యువతీ, యువకులు, మహిళలు, పెద్దలు అందరూ పాల్గొనాలని మంత్రి కార్యాలయ సిబ్బంది విజ్ఞప్తి చేశారు. పోటీలు నిర్వహించడం ద్వారా సంప్రదాయాలను పటిష్టం చేయడమే కాకుండా, ఆరోగ్య క్రీడా విభాగంలో ప్రజల్లో చైతన్యం పెంచే అవకాశాలు ఉంటాయని తెలిపారు. క్రీడలు మరియు పోటీలు ప్రజల మధ్య స్నేహభావం, సహకారం మరియు ఆరోగ్యం పెంపొందించడంలో గొప్ప పాత్ర పోషిస్తాయని మంత్రి కార్యాలయ సిబ్బంది గుర్తుచేశారు. ఈ కార్యక్రమం ప్రజలందరి సహకారంతో విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.

## దొడగట్ట ఉన్నత పాఠశాలలో యుటిఎఫ్ ఎస్ఎస్సి మోడల్ పేపర్స్ వితరణ

**రొద్దం, మేజర్ న్యూస్ :** యుటిఎఫ్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థుల కోసం రూపొందించిన ఎస్ఎస్సి మోడల్ పేపర్లను శ్రీ వెంకటేశ్వర ఎలక్ట్రానిక్ షాప్ నిర్వాహకులు ఎన్ వెంకటేష్ సౌజన్యంతో యుటిఎఫ్ నాయకులు నారాయణస్వామి, ప్రధాన కార్యదర్శి గురువా మారుతి ఆధ్వర్యంలో మంగళవారం రొద్దం మండల



పరిధిలోని దొడగట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న 15 మంది విద్యార్థులకు ఎస్ఎస్సి మోడల్ పేపర్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి కురువ మారుతి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కొరకు మాత్రమే కాకుండా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు శ్రేయస్సులను కూడా దృష్టిలో ఉంచుకొని ప్రతి సంవత్సరం మోడల్ పేపర్లను నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో రూపొందించి అతి తక్కువ ధరకు తెలుగు, ఇంగ్లీష్ మీడియం విద్యార్థులకు అన్ని సబ్జెక్టులు ఉండే విధంగా వందరోజుల ప్రణాళిక కొనుకూలంగా తయారుచేసి అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మారుతి, తేజ, ప్రధానోపాధ్యాయులు రమేష్, దాత ఎన్ వెంకటేషులు, సరస్వతి, గోపాల్, భ్రమరాంబ, తదితరులు పాల్గొన్నారు.

## ఆక్వా యూనిట్ కొర్రమీనుపై అవగాహన సమావేశం




తాడిమర్రి, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని మంగళవారం నందు మండల కేంద్రం మండల సమాఖ్య కార్యాలయం నందు యూనిట్ కొర్రమీను పై అవగాహన సమావేశం నిర్వహించారు .ఈ సమావేశా నికి ముఖ్యఅతిథిగా ప్రాజెక్ట్ డైరెక్టర్ కెవెన్ నరసయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ చేపల పెంపకం పై రైతు ఒక ఎకరా భూమి ఉండి మీరు ఉన్న రైతులు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవచ్చని ఒకే సంవత్స రంలో మూడు పంటలు దిగుబడి చేసుకునే అవకాశం సర్కులేటరీ ఆక్వా కల్చర్ సిస్టం ద్వారా మనకు అందుబాటులో ఉందని ప్రస్తుతం జల వనరులను వినియోగించడం వల్ల ఒక రైతు వారి ప్రస్తుత సంపాదన నుండి అనేక ప్రయోజనాలను పొందవచ్చున్నారు. ఈ సమావేశంలో ఆక్వా కనెక్ట్ ఎండి సిహెచ్ ఉదయ్ కిషన్ డిపిఎం ఎల్ హెచ్ రామ్మోహన్ ఎస్బిఐ మేనేజర్ సత్యనారాయణ ఏటీఎం హరిప్రసాద్ రమణప్ప ఉన్నతి అనసూయ సాంబశివుడు సీసీలు ఈసీ మెంబర్లు రైతులు పాల్గొన్నారు.

## సమాఖ్య ఈసీ సభ్యుల శిక్షణ తరగతులు



తాడిమర్రి ,మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని బుధవారం నాడు కళాజ్యోతి మండల సమాఖ్య కార్యాలయము నందు సమాఖ్య ఈసీ సభ్యుల రెండవ రోజు శిక్షణా కార్యక్రమం ఏసీ ఎంకే సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఈసీ సభ్యులకు పలు అంశాలపై వివరించడం జరిగినది అందులో ముఖ్యంగా శిక్షణ ప్రాధాన్యత సమాఖ్య నిర్మాణం సమాఖ్య నిర్వహణ ఈసీ సభ్యుల విధులు వారి బాధ్యతలు ప్రభుత్వ పథకాలపై అవగాహన తదితర అంశాలపై వారికి పూర్తి శిక్షణ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ పి ఈశ్వరమ్మ అనురాధ రాములమ్మ బీసీ సభ్యులు ఏపిఎం, సిబ్బంది హాజరయ్యారు.

## పేదలకు ఇళ్ళ స్థలాలు ఇవ్వాలి

### - వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : పుట్టపర్తి మున్సిపాలిటీ, మండల పరిధిలోనీ గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్ళు లేని నిరుపేదలను మంజూరు చేయాలని, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం డిప్యూటీ తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇల్లు లేని నిరుపేదలను వ్యక్తిగత అర్జీలతో ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జిల్లా కోశాధికారి సాకే వెంకటేష్ అధ్యక్షతన తహసీల్దార్ కార్యాలయం వద్ద కొంతసేపు నిరసన తెలియజేసి అనంతరం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న మాట్లాడుతూ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం గ్రామాల్లో పేదలకు 3 సెంట్లు , పట్టణాల్లో 2 సెంట్లు ఇస్తామని హామీ ఇచ్చారని వాడి నెరవేర్చాలని, 8 నెలలు అవుతున్న ఇంత వరకు విధానాలు ప్రకటించక పోవడం పై వారు విమర్శించారు. పుట్టపర్తి చుట్టూ ప్రభుత్వ భూములను రియల్ ఎస్టేట్ , గతంలో వైసిపి నేడు టిడిపి పాలక నాయకులు కబ్జాలు చేస్తున్న అధికారులు చోద్యం చూస్తున్నారని ప్రశ్నించారు. అనంతరం పేదల వ్యక్తిగత అర్జీలను పరిశీలించి తహసిల్దార్ మాట్లాడుతూ నెల రోజుల్లో విచారణ జరిపి అర్హులను గుర్తిస్తామని హామీ ఇచ్చారు. పేదలకు న్యాయం జరగకపోతే ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ స్థలాలను గుర్తించి పేదలకు స్వాధీనం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మహిళా కార్మిక సంఘం జిల్లా నాయకులు స్వర్ణలత , రమాదేవి , ప్రమీల , శోభ తదితరులు పాల్గొన్నారు.

## ఉరేసుకుని వివాహిత ఆత్మహత్య

### నగరంలోని వేణుగోపాల్ నగర్‌లో ఘటన



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని వేణుగోపాల్ నగర్ లో పుష్పావతి (28) అనే వివాహిత ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం ఉదయం చోటుచేసుకుంది. తన భర్తతో ఉదయం ఘర్షణకు దిగిన ఆమె తీవ్ర మనస్థాపం చెంది ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. దీంతో గమనించిన వారి కుటుంబ సభ్యులు హుటాహుటిన అనంతపురం ప్రభుత్వా సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించగా పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. సంఘటనకు సంబంధించి వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు.

# కిశోరి వికాసం.. బాలికలకు బంగారు భవితే లక్ష్యం

**పరిగి,మేజర్ న్యూస్ :** కిశోరి వికాసం శిక్షణా కార్యక్రమం బాలికల బంగారు భవిష్యత్తుకు పునాది వేస్తుందని ఉజ్వల, ఆరోగ్యకరమైన, సాధికారిత దిశగా ఆమె వేసే ప్రతి అడుగులో సమష్టి కృషితో చేయూతనిద్దామని సోమందేపల్లి ఏసిడిపిఓ గీత భాయి తెలిపారు. పరిగి మండల ఐకెపి సమావేశ భవన్‌లో ఐసీడీఎస్ సూపర్ వైజర్ నాగరాణి ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశం లోకిశోరి వికాసం శిక్షణ కార్యక్రమానికి ఎస్ఐ రంగడుయాదవ్ ఏవో అశ్వర్తప్ప మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నవీన ఏపిఎం రామేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కిశోరి వికాసం పోస్టర్లను ఆవిష్కరించి ప్రతిజ్ఞ చేయించారు. కిశోరి వికాసం కార్యక్రమంతో ప్రతి బాలిక భవిష్యత్తును మెరుగుపరచడానికి ఓ మంచి అవకాశమని పేర్కొన్నారు. సూపర్వైజర్ నాగరాణి మాట్లాడుతూ బాలిక తన పూర్తి సామర్థ్యాన్ని తెలుసుకోగలిగేలా సమగ్రాభివృద్ధి సొంతం చేసుకొనేలా ఈ కార్యక్రమం ద్వారా చేయూతనివ్వనున్నట్టు వివరించారు. 11-18 ఏళ్ల బాలికలకు విద్య, ఆరోగ్యం, భద్రత, ఆర్థిక స్వావలంబనను మెరుగుపరచడం ఈ కార్యక్రమ లక్ష్యమని తెలిపారు. ఇందుకు ప్రతి గ్రామంలో బాలికల సంఘాలను ఏర్పాటు చేసి అవగాహన కల్పించడంతో పాటు, సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్టు తెలిపారు. శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకొనేందుకు



ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు వెల్లడించారు. ఎస్ఐ రంగడు యాదవ్ మాట్లాడుతూ బాలికల్లో ఆత్మరక్షణ శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేయడం, డిజిటల్ భద్రత, సైబర్‌క్రైమ్, ఆన్‌లైన్ వేదికలపై జాగ్రత్తగా వుండేలా అవగాహన కల్పించనున్నట్టు తెలిపారు. సరైన విజ్ఞానం అందించాలి. కిశోరి బాలికలకు సరైన విజ్ఞానం అందించి జీవితంలో అన్ని విధాలా ఎదిగేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరముందని ఐసీడీఎస్ సూపర్ వైజర్ నాగరాణి అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ కె లు, ఏఎన్‌ఎంలు వెల్ఫేర్ అసిస్టెంట్ లు ,అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాగి సాగుపై అవగాహన కార్యక్రమం



పరిగి మేజర్ న్యూస్: మండల పరిధిలోని ఊటుకూరు , బీచి గాని పల్లి రైతు సేవ కేంద్రాలను మండల వ్యవసాధికారి విజయా భారతి ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది , రాగి సాగు పైన అవగాహన సదస్సు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ప్రతి రైతు రాగి పంట సాగు చేయాలని రాగి పంటను కొనుగోలు ప్రభుత్వం వారు క్వింటాకి 4290 రూపాయలు మద్దతు ధర ప్రభుత్వం కల్పించింది రాగి పంటను సాగు చేయడం ద్వారా తక్కువ పెట్టుబడితో దిగుబడులు పొందచ్చని రాగి పంటకు 2-5 కేజీలు 5 సెంట్లులో నారు మడి చేసుకొని 21 రోజుల తర్వాత పొలంలో నాటుకోవడం వల్ల అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు . . వరి పంట జింక్ లోపం ఉంటే పైనా ఆకులు 2 నుంచి 4 ఆకులో మధ్య ఈనే పాలి పోవుట ఉంటుంది ఇది జింక్ లోపం వల్ల జరుగుతుంది దీని నివారణ జింక్ స ల్ఫేట్ 20 కేజీ ఎకరాకు వేయాలి అని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమానికి ఎఈఓలు ఊటుకూరు బీచిగానిపల్లి రైతూసేవా కేంద్రం సిబ్బంది ఆయా గ్రామ రైతులు పాల్గొన్నారు.

## అబాకస్ పోటీల్లో సత్తా చాటిన హరీష్ స్కూల్ విద్యార్థులు



కదిరి రూరల్, మేజర్ న్యూస్ : కదిరి రూరల్ పరిధిలోని ఎరుకల వాండ్లపల్లి సమీపంలో ఉన్న హరీష్ పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి అబాకస్ పోటీ ల్లో సత్తా చాటారు. విశ్వం ఎడ్యుటెక్ వారి ఆధ్వర్యంలో ఆదివారం ధర్మవరంలో జరిగిన జిల్లాస్థాయి అబాకస్ పోటీల్లో జూనియర్స్ విభాగంలో 3వ తరగతి చదువుతున్న బి. ప్రణీత్ రెడ్డి ద్వితీయ బహుమతి, యం. జగదీష్ రెడ్డి తృతీయ బహుమతి కైవసం చేసుకున్నట్లు ప్రిన్సిపాల్ యం.యస్. కిరణ్ తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో మంగళవారం అభినందన సభ ఏర్పాటు చేశారు. ప్రణీత్ రెడ్డి ఫిబ్రవరి 9న విజయవాడలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటు న్నట్లు ఆయన తెలిపారు. ప్రతిభకనబరిచిన విద్యార్థులకు, శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులకు ప్రిన్సిపాల్ అభినందనలు తెలిపారు. తమ పాఠశాల విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణిస్తున్నం దుకు సంతోష దాయకంగా వుందని, విద్యార్థులు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి వెళ్లాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సమస్యలు ఎవరికి తెలపాలి

### - ఎంపీపీ ఈటె రాము



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో మంగళవారం మండల ఎంపిపి ఈటె రాము అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ ఈటె రాము మాట్లాడుతూ మూడు నెలలకు ఒక సారి జరిగే సర్వసభ్య సమావేశానికి అధికారులు హాజరు కాకపోతే ఎలా అని ప్రశ్నించారు. అధికారులు లేకపోతే గ్రామాల్లో నెలకొన్న సమస్యలు ఎవరికి చెప్పుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశానికి ప్రతి శాఖకు సంబంధించిన మండల స్థాయి అధికారులు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓ ను కోరారు. సమావేశానికి మూడు శాఖల అధికారులు హాజరు కాలేదని, ఆ అధికారులకు మెమోలు జారీ చేయనున్నట్లు ఎంపిడిఓ తెలిపారు. అలాగే మండలంలో నాడు నేడు పథకం కింద జరుగుతున్న పనులపై ఎం ఈ ఓ తో ఆరా తీయడం జరిగింది. త్వరిత గతిన పనులయ్యేలా చూడాలని తెలపడం జరిగింది. ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి, పంచాయతి అధికారులు సమన్వయంతో మండల అభివృద్ధికి కృషి చేయాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిపి రాము, ఎంపిడిఓ ఆంజినప్ప, తహ సీల్దార్ దేవేంద్ర నాయక్, వైస్ఎంపిపిలు కేశవరెడ్డి, సంపూర్ణ, ఈవోఆర్డీ మాధవ రెడ్డి, ఎంపిటిసిలు మాక్బూల్ బి, సరస్వతి, లక్ష్మీదేవి, కృష్ణమ్మ, తిమ్మారెడ్డి, కో ఆప్షన్ సభ్యులు సుబహాన్, సర్పంచులు అంజినమ్మ, రాధ, దిల్షాద్, నాగ మునీశ్వర నాయుడు, విష్ణుమూర్తి, ఎం ఈ ఓ గోపాల్ నాయక్, ఏవో లోకేశ్వరరెడ్డి, డాక్టర్ ఆనందవర్ధన్, వెటర్నరీ డాక్టర్ బాలానాయక్, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు పాల్గొనడం జరిగింది.

## సౌత్ జోన్ హాకీ టోర్నమెంట్లో పాల్గొన్న బుక్కపట్నం క్రీడాకారుడు

బుక్కపట్నం మేజర్ న్యూస్: జనవరి 3 వ తేదీ నుండి తమిళనాడు , చెన్నై లోని మద్రాస్ యూనివర్సిటీ లో జరిగిన సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ హాకీ టోర్న మెంట్ లో బుక్కపట్నం క్రీడాకారుడు పూల ప్రసాద్ నారాయణ ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజ్ తాడిపత్రి లో , రెండవ సంవత్సరం చదువుతూ, శ్రీ కృష్ణదేవరాయ యూనివర్సిటీ హాకీ జట్టు తరపున పాల్గొన్నాడని , నారాయణ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల ప్రిన్సిపాల్ జనార్ధన్ రెడ్డి తెలిపారు . 2021 , 2023, 2024 , వరుసగా మూడవ సారి శ్రీ కృష్ణదేవరాయ యూనివర్సిటీ హాకీ జట్టు తరుపున పాల్గొన్నాడని ఆ కళాశాల ప్రిన్సిపాల్ అభినందనలు తెలిపారు.



# శింగనమల క్రాసులోని సిక్స్ వే సమస్యలను పరిశీలించిన ఎమ్మెల్యే



**శింగనమల,మేజర్ న్యూస్ :** అనంతపురం నుండి అమరావతి వెళ్ళే ప్రధాన రహదారి సిక్స్ వే కావడంతో శింగనమలకు ఫ్లైవర్ బ్రిడ్జి నిర్మించక పోవడంతో శింగనమలకు రహదారి సమస్య ఎర్పడింది.ఎన్.హెచ్ 544డి జాతీయ రహదారి విస్తరణలో భాగంగా శింగనమల క్రాస్ వద్ద బస్ స్టాప్ ఏర్పాటు చేసే విషయంతో పాటు బ్రిడ్జి ఎర్పాటు విషయంలో ఎన్ హెచ్.ఏ.ఐ అధికారులతో కలిసి శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పరిశీలించారు. ఎన్.హెచ్ 544డి జాతీయ రహదారి పనులు ఎలా చేపడుతున్నారో అసలు సమస్య ఏమిటి తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ శింగనమల క్రాస్ వద్ద ప్రజా రవాణా ఆగేలా చర్యలు తీసుకోవాలని. ఎన్.హెచ్ 544డి జాతీయ రహదారిలో శింగనమల క్రాస్ వద్ద కేవలం ప్రజా రవాణా (ఓన్లీ ఫర్ పబ్లిక్ ట్రాన్స్పోర్ట్) కోసం అనే బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ఇక్కడ బస్టాప్ ఏర్పాటు విషయమై ఉన్న అవకాశాలను ఉన్నత అధికారులతో చర్చిస్తామని తెలిపారు. శింగనమల క్రాస్ వద్ద ఎన్.హెచ్ 544డి జాతీయ రహదారిని ప్రజలు దాటాలంటే ఇబ్బందులు పడతారన్నారు. ఇక్కడ బస్టాప్ ఏర్పాటు చేయాలని అధికారులకు తెలియజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బ్రహ్మయ్య,తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు, జిల్లా టిడిపి అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి, బీజేపీ మండల కన్వీనర్ ఓబిరెడ్డి,మాజీ జడ్పీటీసీ శాలిని,లాయర్ ఈశ్వర్ రెడ్డి, చితంబరి దొర, ఆయకట్టు చైర్మన్ బోయ సత్యనారాయణ,సౌత్ కెనాల్ డిస్ట్రిబ్యూటర్ వైస్ ఛైర్మెన్ చెంద్రాయుడు యాదవ్ ,గుర్రం లక్ష్మినారాయణ, మాసూల చంద్రమోహన్ ,జడేజా,ముంతా వెంకటేష్, చెంద్రాయుడు,కొయ్యగూర పెద్దన్న,బోయ సురేష్ ,గాండ్ల బాలరాజు,చాకలి వెంకటేష్ ,డీలర్లు శివ యాదవ్ ,సత్యనారాయణ,ఆర్మీ జిలాన్ పాల్గొన్నారు.

## కదిరి పశువుల సంతలో
# రూ. 32 వేలు దొంగనోట్లు

**- గొర్రెల యజమానికి రూ. 500లు ఇచ్చి ఆపై ఉడాయింపు**

**- లబోదిబోమన్న బాధిత రైతు**

**కదిరి రూరల్, మేజర్న్యూస్ :** ఇటీవల కాలంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో నకిలీ నోట్ల కరెన్సీ ఎక్కడా అగుపించలేదు. కదిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్నందు ఒక్కసారిగా మంగళవారం ఏకంగా రూ. 32వేలు రూ. 500 నకిలీ నోట్లు వెలుగు చూసిన సంఘటన కలకలం రేపుతోంది. వివరాల్లోకి వెళ్తే.. కదిరి పట్టణసమీపాన వ్యవసాయ మార్కెట్ యార్డ్లో ప్రతి మంగళవారం పశువులు (మేకలు, గొర్రెలు) సంత జరుగుతోంది. ఉమ్మడి జిల్లాతో పాటు బాగేపల్లి, పులివెందుల, రాయచోటి ప్రాంతాలకు చెందిన పశువుల యజమానులు తమ పశువులను అమ్ముకోవడానికి సంతకు వస్తారు. అదేరీతిలోనే వ్యాపారులు కూడా వచ్చి గొర్రెలు, మేకలను కొనుగోలు చేస్తారు. ముదిగుబ్బ మండల కేంద్రానికి చెందిన రైతు నగేష్ రెండు గొర్రెలను తీసుకొని సంతలో విక్రయించుకొనేందుకు వచ్చాడు. అయితే ఓ వ్యాపారి వచ్చి గొర్రెలను బేరమాడి రూ. 32వేలకు కొనుగోలు చేసినట్లు యజమాని తెలిపారు. సదరు వ్యాపారి రూ. 32వేలు రూ. 500ల దొంగనోట్లు గొర్రెల యజమానికి ఇచ్చి వెంటనే గొర్రెలను తీసుకొని ఊడాయించాడు. యజమాని నగేష్ నోట్లను లెక్కపెడుతున్న విషయాన్ని సంతలోఉన్న వారు గమనించి, ఇవి నకిలీ నోట్లుగా ఉన్నాయని పరిశీలించడంతో విషయ వెలుగులోకి వచ్చింది. తాను మోసపోయాయని బాధిత రైతు కన్నీటి



పర్యంత మయ్యారు. ఒక్క సారిగా రూ. 500లు నకిలీ నోట్లు బయటపడడంతో అక్కడున్న వ్యాపారులు, పశువుల యజమానులు తీవ్ర ఆందోళన చెందారు. వందల మంది రైతులు, యజమానులు సంతకు వస్తారని, ఇలా మోసం జరగడం ఇదే మొదటి సారిగా ఉంది. ఇదే విషయమై పట్టణ పోలీసులు, మార్కెట్ యార్డ్ కమిటికి సదరు రైతు ఫిర్యాదు చేశారు. నకిలీ కరెన్సీ వెలుగు చూడడంపై పట్టణ వాసులు ఆందోళన చెందారు. నకిలీ కరెన్సీ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఒక్క కరెన్సీ నోటును క్షుణ్ణంగా పరిశీలించాల్సింది తమ అవసరాలను తీర్చుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది. లేనిపక్షంలో మీరు మోసపోవడం ఖాయం. కాగా జిల్లాలోకి దొంగ నోట్ల ముఠా వచ్చిందా? అంటూ పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.




## యస్వీ డిగ్రీ కళాశాల విద్యార్థి స్టార్టప్కు అమెరికా కంపెనీ రూ.45 లక్షలు పెట్టుబడి

**- విద్యార్థిని అభినందించిన కళాశాల వైస్చైర్మన్ సి.చక్రధర్ రెడ్డి**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** యస్వీ డిగ్రీ,పిజి కళాశాలలో బీకామ్ తృతీయ సంవత్సరం చదువుతున్న కె. యస్వంత్ రెడ్డి స్థాపించిన ధన్విన్ ఎకో వుడ్స్ స్టార్టప్ కు అమెరికాకు చెందిన బ్లూఫ్లూట్ వెంచర్స్ యల్ యల్ సి నుండి నలభై ఐదు లక్షల రూపాయలు పెట్టుబడిగా లభించిందని కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి మంగళవారం తెలియజేశారు. 2023 లో విద్యార్థి కే యశ్వంత్ రెడ్డికి అటల్ ఇంక్యూబేషన్ సెంటర్ ఎస్కె యునివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన స్టార్టప్ జాతర అనే వేడుకలోనే బెస్ట్ స్టార్టప్ అఫ్ ది ఇయర్ అనే ప్రశంసా పొంది స్టార్టప్ ఇండియా సీడ్ ఫండ్ స్కీం ద్వారా ఐదు లక్షల రూపాయలు పెట్టుబడి పొందాడని తెలిపారు. ఘనత సాధించిన విద్యార్థి కె.యస్వంత్ రెడ్డిని కళాశాల వైస్ చైర్మన్ చక్రధర రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు అభినందించారు.మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. చక్రధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కూడా వినూత్న ఆలోచనలతో ముందుకెళ్లి మంచి విజయాలు సాధించాలని ఆకాక్షించారు. ఇటువంటి వినూత్నమైన ఆలోచనలు కలిగిన విద్యార్థిని, విద్యార్థులకు తమ సంపూర్ణ సహకారాలు అందిస్తామని సభ ముఖంగా తెలియజేసారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.ఎ.వి. ప్రసాద్, ఏఓ శ్రీనాథ్, కళాశాల ఇంక్యూబేషన్ సెంటర్ కన్వినర్ డా.యస్.రిజ్వానా బేగం, అధ్యాపకులు, విద్యార్థులు యస్వంత్ రెడ్డి ని అభినందించారు.

## ఏపీ హంస రాష్ట్ర నాయకత్వంలోకి జిల్లా నుండి కోకిల చాముండేశ్వరి ఎన్నిక



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీస్ అసోసియేషన్ ఏపీ హంస ప్రభుత్వంతో గుర్తింపు పొందిన సంస్థ నందు అనంతపురం జిల్లాలో గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో స్టాఫ్ నర్స్గా పనిచేస్తున్న కోకిల చాముండేశ్వరి ని రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా ఎన్నిక చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2016 సంవత్సరములలో జిల్లా సెక్రటరీగా మరియు 2018లో జిల్లా ప్రెసిడెంట్ గా పనిచేశారు ఇప్పుడు రాష్ట్ర అధ్యక్షులు అరవ పాల్ తన మీద నమ్మకం ఉంచి రాష్ట్ర నాయకత్వాన్ని కల్పించినందుకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు అసోసియేషన్ కోసం తన వంతు కృషి చేస్తానని ఏపీ హంస సిటీ, జిల్లా లీడర్లకు రాష్ట్ర నాయకులకు ధన్యవాదములు తెలిపారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 6301107116



## కాలువల ఏర్పాటుకు అంచనాలు తయారు చేయండి

**- నగర మేయర్ మహమ్మద్ వసీం సలీం**

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలో పారిశుద్ధ్య సమస్యలు పరిష్కారానికి అవసరమైన ప్రాంతాల్లో కాలువల ఏర్పాటుకు అంచనాలు తయారు చేయాలని నగర మేయర్ మహమ్మద్ వసీం సలీం అధికారులను ఆదేశించారు. నగరంలోని 43,46 వ డివిజన్ల పరిధిలో మంగళవారం మేయర్ మహమ్మద్ వసీం డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య,కొగటం విజయ భాస్కర్ రెడ్డి లతో కలసి పర్యటించారు.ఈ సందర్భంగా స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కాలువలు లేకపోవడంతో పారిశుద్ధ్య సమస్య ఎక్కువగా ఉందని స్థానికులు మేయర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన ఆయన వెంటనే ఆయా ప్రాంతాల్లో డ్రైనేజీలు ఏర్పాటుకు అంచనాలు తయారు చేసి టెండర్లు పిలవాలని ఆదేశించారు. మేయర్ వెంట కార్పొరేటర్లు ఇషాక్, రాజేశ్వరి, సైఫుల్లా బేగ్, అబుసాలేహా, ఈఈ రాధా కృష్ణ, డిఈ నరసింహులు, ఏఈ రాజశేఖర్ రెడ్డి, వైసీపీ నాయకులు నాయకులు దాదా ఖలేందర్, కాకర్ల శీనా సిబ్బంది పాల్గొన్నారు.

## అంతర్జాతీయ స్థాయి జంప్ రోప్ పోటీలకు పాత బాలాజీ స్కూల్ విద్యార్థి



నల్లమాడ, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని పాత బాలాజీ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న ఎస్. తాహిర్ జంఫ్ రోప్ పోటీలకు 2024 జులై 22 నుండి 28 వరుకు జపాన్ (కావాసికి ) లొ జరిగిన అంతర్జాతీయ స్థాయి పోటీలలో 11వ ర్యాంక్ సాధించడం జరిగింది. ప్రస్తుతం ఈ నెల 7నుండి10 వరకు నేపాల్ లో జరిగే అంతర్జాతీయ స్థాయి జంప్ రోప్ పోటీలకు ఎస్.తాహీర్ ను నేపాల్ లో నిర్వహిస్తున్న పోటీలలో పాల్గొనడానికి మంగళవారం తాహీర్తో పాటు జంప్ రోప్. పోటీలు క్రీడ నిర్వాహకులు వెంట వెళ్లారు. ఈ సందర్భం గానే పాఠశాల యాజమాన్యం పాత బాలాజీ స్కూల్ డైరెక్ట్ పోలె వెంకట్ రెడ్డి , కరెస్పాండంట్ పోలె స్వర్ణలత, ఉపాధ్యాయ బృందం అభినందన తెలియజేసి పథకంతో తిరిగి రావాలని ఆకాంక్షించారు.

# ప్రతిభ చూపిన లలిత నాట్య కళానికేతన్ ప్రదర్శన



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** తమిళనాడులోని అరుణాచలం దేవాలయ ములో సకల వృత్తి కళాకారుల సంక్షేమ సంస్థ వారు నిర్వహించిన నేషనల్ లెవెల్ క్లాసికల్ క్లాసికల్ డాన్స్ ఫెస్టివల్ లో శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణానికి చెందిన శ్రీ లలిత నాట్య కళానికేతన్ గురువులు బాబు బాలాజీ, కమలా బాలాజీ వారి శిష్య బృందం 40 మంది తమ నాట్య ప్రదర్శనతో అందరిని ముగ్దుల్ని చేసింది. నాట్యం చేసిన వారందరికీ ఆదియోగి అవార్డులు అందుకోవడం జరిగింది. అదేవిధంగా గురువులు బాబు బాలాజీ, కమల బాలాజీలకు నాట్యతపసివి అవార్డు, కుమార్తెలు హర్షశ్రీ, రామ లాలిత్యాలకు నాట్య చూడామణి అవార్డులతో ఆ సంస్థ అధ్యక్షుడు ఆనందు, ఆలయ ఈవో సురభి రాయల్ సర్టిఫికెట్స్ తో సహా మెమెంటోలను అందించడం తోపాటు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గురువులు మాట్లాడుతూ మాకు తమిళనాడులో ఇటువంటి అవకాశం కల్పించిన సంస్థకు హృదయపూర్వకంగా కృతజ్ఞతలను తెలియజేశారు. భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు జాతీయ అంతర్జాతీయ హాలో కూడా విస్తరింప చేస్తామని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాన్ని తమిళనాడులో నిర్వహించి విశేష గుర్తింపుతో పాటు అవార్డులు ప్రశంసా పత్రాలు పొందడం పట్ల ధర్మవరం కళాకారులు, అధికారులు, ప్రజలు, హర్షం వ్యక్తం చేశారు.

# విద్యార్థి దశ నుంచే విద్యార్థి దీక్ష చేయాలి..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** విద్యార్థి దశ నుంచే ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని లక్ష్యసాధనకు ప్రయత్న లోపం లేకుండా కృషి చేస్తే మంచి ఫలితాలు వస్తాయని నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ ఎస్. నిర్మలమురళి తెలిపారు. నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో అనంతపురంలోని మూడవ రోడ్డు బీసీ బాలుర వసతిగృహంలో విద్యార్థులకు ఒక చక్కటి అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్పర్సన్ డాక్టర్. ఎస్. నిర్మలమురళి మాట్లాడుతూ.. మాటలో మార్పు, పనిలో నేర్పు,, ఓటమిలో ఓర్పు ఉంటే చాలు. జీవితంలో విజయాలు తరగతి గదుల నుండే వస్తాయన్నారు. ఈ తరగతి గదిలే భావితరాల భవిష్యత్తుకు తోడ్పడతాయన్నారు. విద్యార్థులలో ఒత్తిడికి కారణాలు చర్చించారు. విద్యార్థుల అభిప్రాయం ప్రకారము పాఠశాలకు వెళ్లడానికి ఒత్తిడి ఉండరాదన్నారు. పరీక్షలు అంటేనే ఒత్తిడి ఉంటుందని, బాగా చదువుకుంటే ఒత్తిడి ఉండదని, బాగా చదువుకోకపోతే పరీక్షలు అంటే భయం ఒత్తిడి ఉంటుందన్నారు. విమర్శ, బ్యాలెన్స్, డ్రస్సు అడ్రస్సు, షిప్ ఫ్రెండ్షిప్, త్రిభుజం: గణితంలో ఎలా ఉంటుంది త్రిభుజం, అదే జీవితంలో ఎలా ఉంటుందని విడమర్చి, చిన్న చిన్న పదాలతో వారికి అవగాహన కలిగించారు. విద్యార్థులు బాగా చదువుకొని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో వసతి గృహ హెచ్ డబ్ల్యు ఓ మారుతి ప్రసాద్, ఈశ్వర్, విద్యార్థులు, వసతి గృహం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### గ్రీన్ ఫీల్డ్ హైవేలో జరుగుతున్న

# పనులను అడ్డుకున్న తిమ్మాడిపల్లి గ్రామ ప్రజలు



**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** హిందూపురం నియోజకవర్గం శెట్టిపల్లి గ్రామ పంచాయతీ తిమ్మాడిపల్లి గ్రామము సమీపమున జరుగుతున్న గ్రీన్ ఫీల్డ్ హైవేలో నుండి తిమ్మాడిపల్లి గ్రామము నుండి తిమ్మడిపల్లి గ్రామ పొలాలకు పోవడానికి ముందు ఉన్న ప్లానును కాదని వేరే విధంగా వేయడంతో తిమ్మాడిపల్లి గ్రామ ప్రజలు హైవే పనులు చేయనియకుండా అడ్డుపడడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ ఈ రోడ్డు ద్వారానే మా పొలాలకు ఎరువు బండ్లు పోవుటకు దారి కలదని, ఈ రోడ్డు తిమ్మాడిపల్లి నుండి మార్గానికుంట్ల వరకు ప్లానులో కలదన్నారు. అయితే ఈ రోడ్డును గ్రీన్ ఫీల్డ్ హైవే వారు ప్లానులో వున్న విధముగా కాకుండా వేరే చోట వేస్తున్నందున తిమ్మాడిపల్లి గ్రామ ప్రజలకు రాక పోకలకు చాలా ఇబ్బందిగా వున్నందున పనులకు అడ్డు పడడంతో ఈ విషయం తెలుసుకొన్న వెంటనే హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే పిఎ శ్రీనివాసరావు, మండల కన్వీనర్ రంగారెడ్డి తిమ్మాడిపల్లి గ్రామ ప్రజలను కలిసి అక్కడే వర్క్ చేస్తున్న గ్రీన్ ఫీల్డ్ హైవే వారితో మాట్లాడి రోడ్డు పనులు ప్రస్తుతం నిలుపుదల చేసి ప్రజల అభ్యర్థన మేరకు ప్లాను రోడ్డు ప్రకారం రోడ్డు వేయుటకు ఎమ్మెల్యే బాలకృష్ణ దృష్టికి తీసుకెళ్ళి ప్లాను రోడ్డు ప్రకారం రోడ్డు వేయిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఎమ్మెల్యే పిఎ శ్రీనివాస రావు మాట్లాడుతూ ప్రజలుకు న్యాయం చేకూరేలా చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రంగారెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే బాలకృష్ణ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే పిఎ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్లాను రోడ్డు ప్రకారం రోడ్డు వేయు విధముగా నా శాయ శక్తుల కృషి చేస్తానని తిమ్మాడిపల్లి గ్రామ ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది. అంతేకాక ఈ రోడ్డు విషయంలో మీకు ఏ సమస్యలు వచ్చిన యెడల నేను ఎమ్మెల్యే బాలకృష్ణ దృష్టికి తీసుకెళ్ళి మీసమస్యలు పరిష్కరిస్తానని రంగారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ యునస్ బాబు, దేమతేపల్లి అంజినప్ప, కోడికొండ సర్పంచ్ బాలాజీ, కోడూరు మాజీ సర్పంచ్ సోము శేఖర్, మల్లిరెడ్డి, విజయ్ కుమార్, కుమార స్వామి రెడ్డి, నల్లరాళ్ళపల్లి గంగాధర్, మల్లిరెడ్డి, విజయ్ కుమార్, సెట్టిపల్లి వీఆర్వో రామాంజినేయులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### మండల ఫీల్డ్ అసిస్టెంట్

# అధ్యక్షులుగా గంగాధర్



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండలంలోని 16 పంచాయతీల ఫీల్డ్ అసిస్టెంట్ అధ్యక్షులుగా పందిపర్తి పంచాయతీ గంగాధర్ ఎన్నుకోవడం జరిగింది ఫీల్డ్ అసిస్టెంట్లు సమక్షంలో ఉపాధ్యక్షులుగా కిషోర్ ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గంగాధర్ మాట్లాడుతూ ఎంతో నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం సంతోషదాయకమని తమ వంతు బాధ్యతగా అందరూ సంచెను ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా మండల ఏపీఓ, టిఏ సిఓ, ఫీల్డ్ అసిస్టెంట్లకు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

### సంక్రాంతి శుభాకాంక్షలు

# తెలియజేసిన మండల విద్యాశాఖ అధికారులు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ, జిల్లా కలెక్టర్, డీఈఓ ఆదేశాల మేరకు ధర్మవరం పట్టణము, మండల పరిధిలోని అన్ని ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలకు ఈ నెల 10వ తేదీ నుండి 19వ తేదీ వరకు సంక్రాంతి సెలవులు ప్రకటించడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారులు రాజేశ్వరి దేవి, గోపాల్ నాయక్ తెలిపారు. మైనారిటీ విద్యాసంస్థలకు మాత్రం ఈ నెల 11 నుండి 15 వరకు సంక్రాంతి సెలవులు ఉంటాయని వారు తెలిపారు. ఈ సమాచారాన్ని పాఠశాల హెడ్మాస్టర్లు ఉపాధ్యాయుల ద్వారా సర్కులర్ పంపాలని తెలిపారు. తదుపరి సంక్రాంతి సెలవుల్లో విద్యార్థులు ఎవ్వరు కూడా తల్లిదండ్రులకు తెలియకుండా ఎక్కడికి వెళ్ళరాదని తెలిపారు. అంతేకాకుండా వేరే ఊర్లకు వెళ్లినప్పుడు కూడా తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల జాగ్రత్తగా ఉంటూ, అప్పుడప్పుడు పరిశీలిస్తూ ఉండాలని తెలిపారు. సంక్రాంతి సెలవుల్లో ఎవ్వరు కూడా అదనపు తరగతులు నిర్వహించరాదని, ఫిర్యాదుల అందితే కఠినమైన చర్యలు తప్పవని వారు హెచ్చరించారు. కావున పాఠశాల ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు, ప్రభుత్వ పాఠశాలల హెడ్మాస్టర్లు గమనించి సహకరించాలని వారు తెలిపారు.

# సంక్రాంతి ముత్యాల ముగ్గుల పోటీలకు ఆహ్వానం

**- శ్రీ షిరిడి సాయిబాబా సేవా సమితి కమిటీ**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని పుట్టపర్తి రోడ్డు, సాయి నగర్ లో వెలిసిన శ్రీ శిరిడి సాయిబాబా దేవాలయంలో ఈనెల 9వ తేదీ సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఆలయ ఆవరణములో సంక్రాంతి ముత్యాల ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నట్లు శ్రీ షిరిడి సాయిబాబా సేవాసమితి అధ్యక్షులు వీరనారాయణ, కార్యదర్శి రామలింగయ్య, ఉపాధ్యక్షులు టిసి. నారాయణరెడ్డి, కోశాధికారి సూర్యనారాయణ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ ముత్యాల ముగ్గుల పోటీలు ఉదయం 10 గంటలకు సాంప్రదాయ పద్ధతిలో పోటీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తిగల మహిళలు ఈనెల తొమ్మిదవ తేదీలోగా తమ పేర్లను ఆలయంలో వచ్చి నమోదు చేసుకోవాలని తెలిపారు. ప్రతి సంవత్సరము ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. పట్టణ ప్రజలందరికీ కూడా ముందస్తుగా సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు కమిటీ వారు తెలియజేశారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 8297621055కు గాని ల్యాండ్ ఫోన్ నెంబర్ 08559-352668 కు సంప్రదించాలని తెలిపారు.

### ఎస్ ఎస్ సి బోర్డు కార్యాలయం

# ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** విజయవాడలోని గొల్లపూడి వద్ద ఉన్న ప్రభుత్వ పరీక్షల కార్యాలయం ఉద్యోగుల సంగం ( ఎస్ ఎస్ సి బోర్డ్) 2025 నూతన సంవత్సరం క్యాలెండర్ ను మంగళవారం అనంతపురం జిల్లా విద్యాశాఖ కార్యాలయం అసిస్టెంట్ డైరెక్టర్ కృష్ణయ్య, అసిస్టెంట్ కమిషనర్ గోవింద నాయక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ కార్యాలయం పర్యవేక్షకులు ఆదినారాయణ , సరళ కుమారి , లక్ష్మీనారాయణ , సిబ్బంది ఇలియాస్ , సూర్యనారాయణ రాజు పాల్గొన్నారు.

## ఈ పాస్ బుక్కులు పొందేలా

# ప్రజల్లో అవగాహన కల్పించాలి

### అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలి

### జూమ్ కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి

**అనంతపురం మేజర్ న్యూస్:**



ఈ పాస్ బుక్కులు పొందేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమా ర్.వి, అధికారులను ఆదేశించారు. మంగళవా రం సాయంత్రం రెవెన్యూ కు సంబంధించిన అంశాలపై జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి జాయింట్ కలెక్టర్, జిల్లా అధికారులు, డిఆర్ఓ,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ఆర్డీవోలు, డిఎం,సివిల్ సప్లైస్, డిఎస్ఓ, డిస్టిక్ రిజిస్ట్రార్,ర్ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఎడి,జిల్లాలోని తహసిల్దారులు, రీ సర్వే డిప్యూటీ తహసిల్దారులు, మండల సర్వేయర్లతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల నుండి పొందే అర్జీలను నాణ్యత గా పరిష్కరించడంలో వెనుకబడి ఉన్నామన్నారు. వీటిని అధికారులు గమనించి ప్రతి అర్జీని సంపూర్తిగా పరిశీలించి నాణ్యతతో పరిష్కరించాలని సూచిం చారు. మ్యుటేషన్లు, కరెక్ష న్లు, ఎఫ్ లైన్ పిటిషన్లు, పట్టాదారు పాస్ పుస్తకాలు, తదితర అంశాలను నిర్దేశిత గడువు లోపే పూర్తిచేసేలా సంబంధిత రెవెన్యూ అధికా రులు చర్యలు తీసుకోవాల న్నారు. సచి వాలయాల్లో అర్జీదారులు అందించే దరఖాస్తులపై సమాచారా న్ని పొందేందుకు విధిగా ఒక సిబ్బం దిని సచివాల యాల్లో ఉంచి అర్జీదారుల కు సమాధానము ఇవ్వాలన్నారు. రెవెన్యూ సదస్సుల ను పటిష్టమైన కార్యాచరణ ప్రణాళికను తయారు చేసుకుని నిర్వహించాలన్నారు. సదస్సు ప్రారం భంలో ఆ ప్రాంతంలో ప్రభుత్వ భూముల ను ఎవరైనా ఆక్ర మించి ఉంటే అక్కడికక్కడే వాటిని పరిశీలించి ఆక్రమణలను తొలగించాల న్నారు. ఈరోజు తాను ఒక రెవెన్యూ సదస్సులో పాల్గొన్నానని, అక్కడ అన్ని రికార్డులను అందు బాటులో ఉంచారని, అలాగే గ్రామానికి చెందిన మ్యాప్ ను కూడా ఫ్లెక్సీ రూపంలో ప్రదర్శించార ని తెలిపారు. అక్కడ తహసిల్దారు తనతో పదిమందికి పొజిషన్ సర్టిఫికెట్లు తనతో పంపిణీ చేయించారన్నారు. ఆ పొజిషన్ సర్టిఫికెట్లలో రెండవ వైపు ఆ పట్టాకు సంబంధించిన స్కెచ్, లబ్ధిదారుని ఫోటో, ఆమె ఉన్న స్థలంతో పాటు ఆ పక్కన ఉన్న స్థలాన్ని కూడా ఫోటోలో ఉండేలా ముద్రించాలని, అందులో వేలిముద్ర మరియు సంతకం కూడా ఉండేలా చూడాలన్నారు. ఇందుపై వచ్చేవారం నుంచి తనకు నివేదిక అందించాల న్నారు. అలాగే సదస్సుల్లో ఆ గ్రామాల్లో ఎంత పంట సాగు చేశారు, తదితర వివరాలను కూడా సేకరించాల్సి ఉంటుందన్నారు. సిసిఆర్ కార్డ్స్ కూడా ఎన్ని ఉన్నాయి పరిశీలించాలన్నారు. రెవెన్యూ సదస్సులో రీ సర్వేపై వచ్చిన అర్జీలను కూడా ఆన్లైన్ చేయాల్సి ఉంటుందన్నారు. విలేజ్ సర్వేయర్, వీఆర్వో కలిసి ఎప్పటికప్పుడు గ్రీవెన్స్ లను పరిష్కరించాలన్నారు. ఇందుకు సంబంధించి జాయింట్ కలెక్టర్ వారికి లక్ష్యాలను కూడా కేటాయిస్తారన్నారు. వాటి పురోగతిపై తహసిల్దార్లు మానిటర్ చేయాల్సి ఉంటుందన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పై కూడా ప్రభుత్వం ఐవిఆర్ఎస్ ద్వారా లబ్ధిదారులనుంచి అభిప్రాయాన్నితెలుసుకుంటోందని, ఈ అంశాల్లో సిబ్బంది ప్రతి ఒక్కరు వారి ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ అందజేయాలన్నారు. వారితో మర్యాదపూర్వకంగా ప్రవర్తిం చాలని ఆయన సూచించారు. ఎక్కడ కూడా పెన్షన్ పంపిణీలో అవినీతి అన్నది రాకూడదన్నారు. అలాగే ధాన్యం సేకరణ పై కూడా ప్రభుత్వం ప్రజాభిప్రాయాన్ని తీసుకుంటోందని, వారికి ధాన్యపు సేకరణ కోసం అవసరమైన సంచులు అందించాలని,వారికి మద్దతు ధర, అలాగే 48 గంటల్లో వారి ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా సంబంధిత శాఖతో జాయింట్ కలెక్టర్,సివిల్ సప్లైస్ డిఎం, తదితరులు మాట్లాడి రైతుల ఖాతాలో 48 గంటల్లోపు నగదు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సేవకు సంబంధించిన అర్జీలను కూడా సకాలంలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రీవోక్ సర్టిఫికెట్లు ఎక్కువ శాతం వస్తోందని వీటిని జారీ చేసే సమయంలోనే ఒకటికి రెండు సార్లు పరిశీలించి తప్పులు లేకుండా సర్టిఫికెట్లను జారీ చేయాల్సి ఉంటుందన్నారు. చుక్కల భూములకు సంబంధించి గతంలో చక్కటి చెక్ లిస్టు తయారు చేయడం జరిగిందని, ఆ చెక్ లిస్టు ఆధారంగానే ప్రతి ఒక్కరు అందుకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే వాటి పరిష్కారంలో ఎలాంటి అవినీతికి తావివ్వకూడదని హెచ్చరించారు. ఇంటర్నెట్ సౌకర్యానికి సంబంధించి ఆ ప్రాంతంలో ఏ కంపెనీ సర్వీస్ బాగుంటుందో ఆ కంపెనీ సర్వీస్ పొందేలా వారికే ఆప్షన్ను ఇవ్వాలని సూచించారు. ఈ పాస్ బుక్కులు పొందేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. ఇది ఒక మంచి సేవ అని ఇందుకు 150 రూపాయలు చెల్లిస్తే ఈ పాస్ బుక్కును చక్కగాముద్రించి ఇవ్వడం జరుగుతుందని ప్రజల్లో తెలియచెప్పాలన్నారు. మ్యుటేషన్ తదితరాల్లో ఆ లబ్ధిదారు యొక్క ఫోన్ నెంబరు, ఆధార్ నెంబర్ ని కూడా చేర్చాల్సి ఉంటుందని తెలిపారు.



## వ్యాధి నిరోధక టీకాల

# కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలి

### విద్యాధికారిణి డాక్టర్ పావని

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఆశాలు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని వైద్యాధికారి డాక్టర్ పావని తెలిపారు. మంగళవారం మండలంలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ పావని ఆధ్వర్యంలో ఆషాడే కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని వంద శాతం పూర్తి చేయాలన్నారు. విటమిన్ ఏ ద్రావణం వినియోగం వలన కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. ఆశాలు చురుగ్గా పాల్గొని పిల్లలను టీకాల నిర్వహించే కేంద్రాలకు తరలించి, వారికి టీకాలు అందేలా చూడాలన్నారు. టీకాల పట్ల పిల్లల తల్లిదండ్రులలో అవగాహన పెంచాలని సూచించారు. ఏ జబ్బు రాకుండా ఏ టీకా వేస్తున్నారు, ఏ వయసులో వేస్తారు, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే విషయాలను ప్రజలకు వివరించాలన్నారు. సిహెచ్ఓ నాగ రంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్. ఎండి షఫీ మాట్లాడుతూ బాల్య వివాహాలు జరగకుండా క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని, పి సి పి ఎన్ డి టి చట్టం గురించి ప్రజల్లో విస్తృత ప్రచారం కలిగించాలని చెప్పారు. ఈ కార్యక్రమానికి హాజరైన మానసిక వ్యాధి నిపుణులు డాక్టర్ విశ్వనాథరెడ్డి మానసిక ఆరోగ్యం గురించి అవగాహన కల్పించారు. సరైన పోషకాహారం తీసుకోవడం, తగినంత నీరు, ఆహారం తీసుకోవడం, మంచి వాతావరణంలో పని చేయడం, ఏదో ఒక ప్రవృత్తి అలవర్చుకోవడం వల్ల మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. శారీరక అనారోగ్యం పాడవడం, మానసిక అనారోగ్యం బారిన పడడం ప్రమాదకరమని, తగినంత వ్యాయామం చేయడం, మంచి కుటుంబ సంబంధాలు కలిగి ఉండటం మొదలైన విషయాలపై జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు శేఖర్, స్వర్ణలత, ఏఎన్ఎం, ఎం ఎల్ హెచ్ పి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రహరీగోడ కూలి విద్యార్థికి గాయాలు



**లేపాక్షి, మేజర్ న్యూస్:** లేపాక్షి పంచాయితీ పరిధిలోని కుర్లపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల ప్రహారి గోడ కూలి విద్యార్థికి గాయాలు కాగా హిందూపురం ప్రభుత్వం ఆసుపత్రి నందు చికిత్స పొందు తున్నాడు. వివరాలు ఇలా ఉన్నాయి. కుర్లపల్లి గ్రామానికి చెందిన రమేష్ గౌతమిల 3వ తరగతి చదువుతున్నాడు. అయితే మంగళవారం మధ్యాహ్నం సమయంలో విద్యార్థి మూత్ర విసర్జన కోసం ప్రహారి గోడ పక్కన వెళ్లారు. శిధిలావస్థలో వున్న ప్రహారి గోడ ఒక్కసారిగా కూలిపోవడంతో ఎడమ్ కాలుకు గాయ పడ్డాడు. వెంటనే పక్కన వున్న విద్యార్థులు ప్రధానోపాధ్యాయుల దృష్టికి తెలియజేయగా వెంటనే చికిత్స నిమిత్తం అంబులెన్స్ వాహనంలో హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



## యువత పొగాకు

# ఉత్పత్తులకు దూరంగా ఉండాలి

**కుందుర్పి, మేజర్ న్యూస్ :** యువత పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలని జిల్లా పొగాకు నియంత్రణ సామాజిక కార్యకర్త శ్రీరాములు పేర్కొన్నారు. జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో పొగాకు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమం నిర్వహిం చడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో పొగాకు పదార్థాల శేవరహితంగా మార్చాలని వైద్య ఆరోగ్య అధికారులు పేర్కొన్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయ చుట్టూ ప్రక్కల, పొగాకు సంబంధించిన దుకాణాలను, కార్యాలయ ఆవరణలో బీడీలు, సిగరెట్లు గుట్కా, పాన్ పరాగ్, కైని, జర్దా, మొదలగు పదార్థాలను నిషేధించడం జరగాలన్నారు. దీనికి సంబందించిన గోడపత్రాలను ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రదర్శించడం జరిగిందన్నారు. పొగాకు ఉత్పత్తుల చట్టం సిఓటిపిఎ - 2003 చట్టం ప్రకారం, బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేస్తే 200 రూపాయలు జరిమానా విధిస్తారన్నారు. అలాగే 18 సంవత్సరాల లోపు పిల్లల చేత సిగరెట్, పొగాకు ఉత్పత్తులు, అమ్మ చేరాదు వారిచేత అందించరాదన్నారు. విద్యాసంస్థలకు 100 గజాల లోపు, పొగాకును నిషేధించడం జరిగిందనీ అతిక్రమించిన వారు శిక్షర్హులన్నారు. అనంతపురం జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో పొగాకు రహిత ప్రాంతంగా మార్చడానికి ప్రతి ఒక్కరు కృషి చేయలన్నారు. ఎన్ఫోర్స్మెంట్ డ్రైవ్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుందుర్పి మండల ప్రాథమిక ఆరోగ్య అధికారి డాక్టర్ అనూష, పిహెచ్ఎన్ శశికళ, ఆరోగ్య సిబ్బంది మరియు ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా వారధి చారిటబుల్ సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు నిమ్మకాయ రాము జన్మదిన వేడుకలు



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురం పట్టణంలో వారిది చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు జనసేన పార్టీ నాయకులు నిమ్మకాయల రాము జన్మదిన సందర్భంగా మంగళవారం పట్టణంలోని పలువురు ప్రముఖులు, వివిధ పార్టీల నాయకులు, శ్రేయోభిలాషులు, అభిమానులు, వారిది చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు ఘనంగా కేక్ కటింగ్ నిర్వహించి దుశ్శాలువా, పూలమాలతో సత్కరించి నిమ్మకాయల రాముకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# జర్నలిస్టులపై దాడులు అమానుషం

**పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** ప్రజాస్వామ్య దేశంలో జర్నలిస్టులపై దాడులు జరగడం అమానుషమని ప్రజాస్వామ్య వాదులందరూ ఈ దుశ్చర్యలను తీవ్రంగా ఖండించాలని జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యుడు అడపాల వేమ నారాయణ పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ చత్తీస్గఢ్‌లో జరుగుతున్న జాతీయ రహదారుల నిర్మాణంలో అవినీతి 100 కోట్లకు పైగా జరిగిందని మీడియా ద్వారా తెలిపినందుకు ముఖేష్ చంద్రకర్ జర్నలిస్టును అతి కిరాతకంగా హత్య చేయడం దారుణం అన్నారు. మానవ సమాజం సిగ్గుపడే విధంగా శరీరాన్ని ముక్కలుగా చేయడం చూస్తే అక్కడి కార్పొరేట్ కాంట్రాక్టర్లకు పాలకవర్గాల అండదండలు ఏ స్థాయిలో ఉన్నాయో ఈ ఘటన ద్వారా తెలుస్తోందన్నారు. దేశంలో నిత్యం ఏదో ఒకచోట జర్నలిస్టులపై దాడులు జరుగుతూనే ఉన్నాయన్నారు. జర్నలిస్టుల రక్షణ కోసం ప్రత్యేకమైన రక్షణ చట్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలను ముక్తకంఠంతో ఖండిస్తున్నామ న్నారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలను, అవినీతిని బహిర్గతం చేయడంపై జీర్ణించుకోలేని వ్యక్తులు ఇలాంటి కిరాతకాలకు పాల్పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## విద్యుత్ షాక్‌తో

# యవకుడికి తీవ్రగాయాలు





**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** చిలమత్తూరు మండలంలో మంగళవారం ఉదయం కోడికొండ వద్ద ఉన్న లేఅవుట్లో విద్యుత్ షాక్ తో సురేష్ అనే యువకుడికి చేతి పైన, తల భాగం, కడుపు భాగాలలో తీవ్ర గాయాలైనాయి. అయితే ఈ పని చేయుస్తున్న కాంట్రాక్టర్ విద్యుత్ శాఖలో ఎల్‌సి తీసుకోకుండా పని చేస్తున్న సమయంలో విద్యుత్ శాఖ వారితో సంప్రదించకుండానే పని చేయిస్తున్నాడు. అందువలనే ఈ ఘటన జరిగిందని తెలిసింది. యువకుడినీ చికిత్స కోసం బెంగళూరు తీసుకెళ్లారు. ఏది ఏమైనా యువకుడికి న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు. ఏఈని వివరణ అడగ్గా అనుమతులు ఉన్నాయని కానీ నిన్నే పనులు కంప్లీట్ చేశారని కాంట్రాక్టర్ పనులు చేస్తున్న విషయం తెలియదని తెలిపారు. ఈ విషయం కూడా పై అధికారులకు తెలియజేశానన్నారు.

# విద్యా, వైద్య, ఉపాధి కల్పనలో ప్రభుత్వాల నిర్లక్ష్యం తగదు

## - అఖిల భారత యువజన సమైక్య రాష్ట్ర కార్యదర్శి గుజ్జల ఈశ్వరయ్య సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్




**రాయదుర్గం, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రజలకు విద్య, వైద్యం, ఉపాధి కల్పనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వహించడం తగదని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గుజ్జల ఈశ్వరయ్య , సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ ఆరోపించారు. రాయదుర్గం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏఐవై ఎఫ్ ఆధ్వర్యంలో 20వ జిల్లా మహాసభలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అఖిల భారత యువజన సమైక్య రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య, రాష్ట్ర కార్యనిర్వాహకులు లెనిన్, అనంతపురం జిల్లా సిపిఐ ప్రధాన కార్యదర్శి జాఫర్, స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జలఈశ్వరయ్య మాట్లాడుతూ విద్య వైద్య ఉపాధి కల్పనలో దేశ రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం ధోరణి అవలంబిస్తున్నాయని మండిపడ్డారు.

విద్య, వైద్య రంగాన్ని ప్రోత్సహించాల్సిన పాలకులు వ్యాపారాలుగా మార్చి, ధనార్జనే ధ్యేయంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. దేశ, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యాభివృద్ధికి తగినంత నిధులు కేటాయించకుండా, కాలయాపన చేయడంతో పాటు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలనుకూడా విస్మరించారని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పాలనలపై విరుచుకు పడ్డారు.రాష్ట్రంలో విశాఖ ఉక్కు పరిశ్రమ పరిరక్షణ, కడప ఉక్కు పరిశ్రమ స్థాపన కోసం గత ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి నిరుద్యోగ యువతను మభ్యపెడుతున్నారని విమర్శించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ మాట్లాడుతూ కర్ణాటక సరిహద్దున ఉన్న రాయదుర్గం నియోజకవర్గంలో ఇలాంటి మహాసభలు జరగడం గర్వకారణం అన్నారు.

జిల్లాలోని తాగునీరు, సాగునీరు అందించడంలో ప్రభుత్వాలు విఫలం చెందాయని విమర్శించారు.

విద్యా ,వైద్య ఆరోగ్య రంగాల పరిరక్షణతో పాటు, రైతాంగాన్ని ఆదుకునే విషయంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం ప్రదర్శిస్తే ...రైతుల పక్షాన నిలబడి ..ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు కూడా వెనకాడమని హెచ్చరించారు. జిల్లాలోని తాగునీరు సాగునీరు అందించే దిశలో విఫలం అయ్యాయని విమర్శించారు.విద్యా వైద్య ఆరోగ్య, రంగాల పరిరక్షణతో పాటు, రైతాంగాన్ని ఆదుకునేందుకు, ప్రభుత్వాలు ప్రభుత్వాల పనితీరును బుద్ధి చెప్పేందుకు వెనకాడమని పేర్కొన్నారు.

### యువశక్తి పైనే దేశ పురోభివృద్ధి

### - ప్రభుత్వ విప్ కాలవ

భారతదేశ పురోభివృద్ధిలో యువశక్తిదే కీలకపాత్రని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు స్పష్టంచేశారు. యువతను సమాజానికి ఉపయోగపడే ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో కమ్యూనిస్టు పార్టీ ప్రధాన భూమిక వహించిందన్నారు. దేశానికి స్వాతంత్ర్యం రాక పూర్వం పుట్టిన అతి తక్కువ పార్టీల్లో కమ్యూనిస్టు పార్టీ నిబద్ధత కలిగిన వ్యక్తులకు నిలయంగా ఉండేదన్నారు. సమాజం బాగుండాలి, పది మందికి సాయపడాలనే ఆలోచించే వారెందరో... నమ్మిన సిద్ధాంతాల కోసం ఆస్తులు, ప్రాణాలు కూడా పోగొట్టుకున్నారన్నారు. ఎందరో రాజీలేని పోరాట యోధుల పుట్టినిలైనా పార్టీ తదనంతర పరిణామాల్లో ఎన్నో చీలికలు, పేలికలైనా సిద్ధాంతాలకు కట్టుపడ్డ వారికి తరువాత ఎన్ని అవరోదాలు, అడ్డంకులు ఎదురైనా నమ్మిన సిద్ధాంతాల వెనుకే నడిచారన్నారు. అలాంటి పార్టీ అనుబంధ సంస్థయినా యువజన విభాగం ఎంతో క్రియాశీలక పాత్ర పోషిస్తూ వస్తోందన్నారు. విద్యార్థి దశలోనే ప్రపంచ సమకాలీన అంశాలపై పూర్తి స్థాయి అవగాహన కల్పిస్తుండటం ఇక్కడే జరుగుతోందన్నారు. విద్యార్థి సంఘాల్లో రాణించే వారికి యువజన విభాగంలో, ఆ తరువాత ప్రధాన పార్టీల్లో అవకాశం కల్పిస్తున్నారన్నారు. సైద్ధాంతిక విలువలతో తీర్చిదిద్దబడ్డ వారు ప్రధాన పార్టీల్లోకి వచ్చాక చురుగ్గా రాణిస్తూ సమాజ సేవా తత్పరతను చాటుకుంటున్నారన్నారు. స్వార్థ ఆలోచనలు విడనాడి, సక్రమైన మార్గంలో అడుగులు వేసేవారే అతిపెద్ద శక్తిగా దేశం ఎదగటానికి దోహదపడుతున్నారన్నారు. పేదరికం లేని సమాజ నిర్మాణం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రయత్నిస్తున్నారన్నారు. విరివిగా ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించటానికి ఎంతగానో ప్రయత్నిస్తున్నట్లు వివరించారు. 20 లక్షల ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనకు శ్రమిస్తున్నారన్నారు. కేవలం ఉపాధి పొందటమే కాకుండా ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా ఎదగడానికి సంకల్పం పూనాలన్నారు. కమ్యూనిస్టు పార్టీల్లో పని చేసిన వారు ధైర్యంగా ముందడుగు వేయగల శక్తిని అందుకొంటారన్నారు. నేటి యువశక్తి తగిన తర్ఫీదుతో అవకాశాలను అందిపుచ్చుకోటానికి సిద్ధం కావాలని సూచించారు. దేశం మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగాలంటే యువత పాత్రే కీలకమన్నారు. యువత జీవిత లక్ష్యాన్ని చేరుకోటానికి యువజన విభాగం తోడుగా ఉంటుందనే ఆశాభావం వ్యక్తపరిచారు. అంతకు ముందు పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహం నుండి వినాయక సర్కిల్ మీదుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులు భారీ ఎత్తున ర్యాలీ , కవాతు నిర్వహించారు. ఈ ర్యాలీలో అయ్యప్ప మాస్టర్ ఆధ్వర్యంలో చిన్నారులు చేసిన కోలాటం ఆకట్టుకుంది. మహాసభల సందర్భంగా నిర్వహించిన ర్యాలీ , కవాతులతో పట్టణ ప్రధాన రోడ్లు ఎరుపుమయం అయ్యాయి. ఈ ర్యాలీ లో విద్యార్థులు ప్రభుత్వ పాలనకు వ్యతిరేకంగా చేసిన నినాదాలు మిన్నంటాయి. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా వ్యవసాయ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరాజు, సీపీఐ రాయదుర్గం తాలూకా కార్యదర్శి నాగార్జున , ఏఐవైఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్షుడు సంతోష్ కుమార్, రాయదుర్గం తాలూకా ఏఐవైఎఫ్ నాయకులు కోట్రెష్ , తిప్పేస్వామి , నరసింహులు , దేవ మోహన్ , తేజ కుమార్, కుమార్ నాయక్ , నాగయ్య , వన్నూరుస్వామి, శంకర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అబ్బో.. ఆర్టీసీ బస్సులో ప్రయాణం.. చాలా కష్టం

# సమయపాలన లేని ఆర్టీసీ బస్సులు రాకపోకలు

### - ప్రయాణీకులకు , ఉద్యోగులకు తీవ్ర ఇబ్బందులు

### - అరగంట వ్యవధిలోని ఆరు బస్సులు.. ఆపై గంటకు పైగా బస్సులు ఉండవు

**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** ప్రయాణికులకు ఉద్యోగులకు అనుకూలంగా ఆర్టీసీ బస్సులను తిప్పుతున్నామని ఆర్టీసీ అధికారులు చెబుతుంటారు.. కానీ ఆచరణలో మాత్రం ఉండదు.. ప్రయాణి కులకు తిప్పలు తప్పడం లేదు. కదిరి - రాయచోటికి బస్సుల కొరత అయితేలేదు.. కానీ సమయపాలన లేకుండా బస్సులను తిప్పడం తోనే అసలు సమస్య ఎదురవు తోంది. కదిరి నుంచి గాండ్లపెంట, రెక్క మాను, నంబుల పూలకుంటలకు ప్రజలు, ఉద్యోగులు అత్యధిక సంఖ్యలో రాకపోకల కొనసాగిస్తున్నారు. కదిరి పట్టణానికి వివిధ పనులు పై వచ్చే ప్రజలు, మండల కేంద్రాలకు వెళ్లేవారు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తారు. సాయంత్రం అయితే బస్సుల కోసం వెంపర్లాడాల్సిన పరిస్థితి నెలకొంటుందని నంబుల పూల కుంట మండల వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నంబుల పూలకుంట నుండి కదిరికి ఐదు గంటల పైన వెళ్లాలంటే ఇక అంతే సంగతులు అన్నట్లుగా మారుతోంది. కేవలం ఐదు,ఆరు నిమిషాల వ్యవధిలో ఆరు బస్సులు వెళ్లిపోతాయని ఆ తర్వాత బస్సుల కోసం రాత్రి 7 గంటల వరకు వేచి ఉండాల్సిన పరిస్థితి ఉంటుందని పలువురు ఉద్యోగులు వాపోతున్నారు. ఒకేసారి బస్సులు వెళ్లిపోవడం కారణంగా తిప్పలు పడాల్సి వస్తుందని ప్రయాణికులు, ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. బస్సులు డ్రైవర్లు సమయ పాలన పాటించక పోవడం కారణంగానే ఈ పరిస్థితి నెలకొంటుంది. అన్నమయ్య జిల్లా రాయచోటి ఎమ్మెల్యే, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఉన్నారు. కనీసం బస్సుల ప్రయాణికులకు అందుబాటులో సమయానికి ఉండేలా చూడాలని మండల ప్రజల కోరుతున్నారు. కదిరి ఆర్టీసీ డిపోకు చెందిన బస్సులు సమయపాలన పాటించి ప్రయాణికులకు ఉద్యోగులకు ప్రజలకు సాయంత్రం వేళ బస్సుల అందుబాటులో కదిరి డిపో మేనేజర్, ఉన్నతాధికారులు ఉండేలా చర్యలు తీసుకోవాలని మండల వాసులు కోరుతున్నారు.




## కర్ణాటక మద్యం విక్రయిస్తున్న భార్య భర్త పై కేసు నమోదు

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండలంలోని వీరప్పగారిపల్లి గ్రామంలో భార్య భర్త గంగాద్రి, నాగవేణి కర్ణాటక మద్యం విక్రయిస్తుం డగా అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ మల్లికార్జున్ రెడ్డి తెలిపారు. గ్రామానికి చెందిన వారు సంచిలో మద్యం పెట్టుకుని విక్రయిస్తున్నారని, వారి నుంచి 20 కర్ణాటక మద్యం ప్యాకెట్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. కాగా 2021 సంవత్సరంలో కూడా భార్య భర్తపై అమడగూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్స్చేంజ్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## తేజ ప్రసాద్ మరణం జర్నలిస్టులోకానికి తీరని లోటు

### - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి జగదీష్

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** సీనియర్ జర్నలిస్ట్ తేజ ప్రసాద్ దాదాపు 30 సంవత్సరాలు పైగా సమాజంలో జరుగుతున్నటువంటి మార్పులను వెలుగులోకి తీసుకుని వచ్చినటువంటి తేజ ప్రసాద్ ఆకస్మిక మృతి జర్నలిస్టు లోకానికి తీరని లోటు అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ మెడికల్ కళాశాలలో మంగళవారం తేజ ప్రసాద్ పార్థీవదేహాన్ని మెడికల్ విద్యార్థులకు పరిశోధన కోసం అప్పజెప్పడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి జగదీష్, సత్యసాయి జిల్లా సిపిఐ కార్యదర్శి వేమయ్య యాదవ్ తేజ ప్రసాద్ పార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ... సమాజం కోసం పనిచేస్తూ చివరి క్షణంలో తన పార్థీవ దేహాన్ని మెడికల్ కళాశాలలో చదువుతున్నటువంటి మెడికల్ విద్యార్థులకు పరిశోధనల కోసం అప్పగించడం అభినందనీయమన్నారు. ఆయన ఆత్మ శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా భగవంతుని ప్రార్థిస్తున్నాను అన్నారు. ఆయనతో పాటు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు లింగమయ్య పాల్గొన్నారు.





## భక్తి శ్రద్ధలతో గ్రామదేవర జాతర

**– గ్రామ ప్రజలందరూ సుఖశాం తులతో జీవించాలి – పరిటాల శ్రీరామ్**

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గుంజేపల్లి గ్రామస్తులందరూ సుమారు 50 రోజులుగా సోదర భావంతో నియమ నిష్టలతో అమ్మవార్ల విగ్రహ ప్రతిష్టలు, మండల పూజా మహోత్సవాలు ఘనంగా నిర్వహించుకోవడం అభినందనీయమని, గ్రామం అంతటికి దైవానుగ్రహం కలిగి పాడిపంటలు శాంతి సామరస్యంతో మెలగాలని ధర్మవరం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ ఆకాంక్షించారు. సుమారు 50 రోజుల క్రితం గ్రామ పెద్దలు అందరి సహాయ సహకారాలతో కన్యకల గొంది లో పార్వతి దేవి అమ్మవారి విగ్రహం, గ్రామ నడిబొడ్డున గ్రామ దేవత పెద్దమ్మ వారి విగ్రహ ప్రతిష్ట నిర్వహించి, 41 రోజుల పాటు గ్రామస్తులందరూ నియమ నిష్టలతో ప్రత్యేక పూజలు హెూమాలు అన్నదాన, కార్యక్రమాలు నిర్వహించారు. కాగా మంగళవారం గ్రామ పెద్దల ఆధ్వర్యంలో కుల మతాలకతీతంగా అందరూ భక్తి శ్రద్ధలతో గ్రామ దేవత జాతరను నిర్వహించారు. ఈ సందర్భంగా తమ మొక్కులు, జంతు బలులు అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన పరిటాల శ్రీరామ్ ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. పల్లె సీమలన్నీ శాంతి సామరస్యంతో పాడిపంటలతో సుఖ సంతోషాలతో కలసి ఐక్యంగా జీవించాలని ఆయన తెలిపారు.

భక్తి శ్రద్ధలతో గ్రామదేవర జాతర

## కిశోరి వికాస శిక్షణా కార్యక్రమం




తలుపుల, మేజర్ న్యూస్:మండల కేంద్రంలో స్థానిక ఆర్ డి టీ కార్యాలయం నందు మంగళవారం కిషోరి వికాస్ పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కదిరి ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిని రాధిక హాజరై.. మాట్లాడుతూ బాలికలు వ్యక్తిగత పరిశుభ్రత ఆరోగ్యం అభివృద్ధి విద్య హక్కులు వాటిపై అవగాహన పెంచాలని సూచించారు. 18 సంవత్సరాల నిండక ముందే బాలికలకు పెళ్లి చేయకూడదు. వివాహాలు చేస్తే స్థానిక పోలీసులకు, ఐసిడిఎస్ అధికారులకు సిబ్బందికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఎంపీడీవో రమానా యక్ మాట్లాడుతూ బాలికల బంగారు భవిష్యత్తు పునాది వేస్తూ ఆరోగ్యకరమైన దిశగా సమిష్టి కృషితో చేయూత ఇస్తామన్నారు. మండల విద్యాధికారి వెంకటరాముడు మాట్లాడుతూ బాలికలు 11 – 18 బాలికలు విద్య పై దృష్టి పెట్టేలా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ నిహారిక, దీప, ఈవో పి ఆర్డి నసీమా సచివాలయ సిబ్బంది జిఎంఎస్కేలు అంగన్వాడి టీచర్లు హెల్త్ సూపర్వైజర్ ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధ తాళలేక రైతు ఆత్మహత్య



నల్లమాడ, మేజర్ న్యూస్: మండల పరిధిలోని గూడమేకలపల్లి గ్రామానికి చెందిన శ్రీహరి నాయుడు (50) అప్పుల బాధ తో మంగళవారం ఇంట్లో తీరుకు చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఏ.ఎస్ ఐ రఘు రాములు తెలిపారు. కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీహరి నాయుడుకు ఇద్దరు కుమార్తెలు. వారికి వివాహాలు చేసిన అప్పులు,, వ్యవసాయ పొలంలో బోరు బావులు తవ్వించడం చేత అప్పుల అధికమై తీర్చలేక మనస్థాపం చెంది మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి భార్య, కుమార్తెలు ఉన్నారు. శవ పంచనామ నిమిత్తం కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధితులు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## రైతు పెట్టుబడి సహాయాన్ని వెంటనే రైతులు కథల్లో జమ చేయాలి

**– ఏపి రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు జి. ఈశ్వరయ్య**

అనంతపురం రూరల్ మేజర్ :రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలు కావస్తున్నప్పటికీ రాయలసీమ కరువు నివారించే పెండింగ్ నీటి పారుదల ప్రాజెక్టులపై శ్రద్ధ చూపించక పోవడంతో పాటు రైతు పెట్టుబడి సాయం నిధులను రైతులకు అందించడంలో కూటమి ప్రభుత్వం విఫలం చెందిందని, వెంటనే పెట్టుబడి సాయం సొమ్మును రైతులు ఖాతాల్లో జమ చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి. ఈశ్వరయ్య,అనంతపురం జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి సి. మల్లికార్జున విమర్శించారు. మంగళవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో రైంతాగానికి హామీలు ఆర్భాటముగా ప్రకటించి అధికారం చేజిక్కనో అనంతరము తోకముడుచ కుంటే రైతు సంఘం రైతులను పెద్ద ఎత్తున సమీకరించి ఆందోళన చేపడుతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఎన్నికల్లో రైతులకు పెట్టుబడి సాయం కింద ప్రతి రైతు కుటుంబానికి రూ. 20వేలు అధికారంలోకి వచ్చిన వెంటనే ఇస్తానన్న హామీ ఇంతవరకు ఇవ్వకపోవడం బాధాకరమని ఇటువంటి జాప్యం చేయకుండా తక్షణమే నిధులు విడుదల నష్ట పోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం డిమాండు చేస్తుందన్నారు. ఈ ఏడు నెలల కాలంలో సుమారు రాష్ట్ర వ్యాప్తంగా 100 మంది పైగా రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే కనీసం వారి కుటుంబాలను కూడా పరామర్శించక పోవడం తోపాటు భాదిత రైతుకుటుంబాలకు ఇవ్వాల్సిన ఎక్స్గ్రేషియా కూడా ఇంతవరకు చెల్లించకపోవడం చాలా దారుణమన్నారు. ఎన్నికల ముందు ఆత్మహత్యలు చేసుకున్న రైతు,



కౌలు రైతుల కుటుంబాల దగ్గరికి వెళ్లి పరామర్శించి సొంత నిధులతో ఆర్థిక సహకారం చేసిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అధికారంలోకి వచ్చిన తర్వాత కనీసం ఆత్మహత్యల గురించి వాటి నివారణ గురించి ప్రస్తావించకపోవడం శోచనీయమన్నారు. అన్ని పంటలకు ఉచిత పంటల భీమా పథకాన్ని అమలు చేసి రైతులను ఆదుకుంటామని చెప్పిన ప్రభుత్వం రబీ నుండి రైతులే బీమా ప్రీమియం చెల్లించాలని చెప్పి రైతాంగంపై పెను భారాన్ని మోపడం సిగ్గు చేటన్నారు. ఢిల్లీ కేంద్రంగా జరుగుతున్న ఉద్యమానికి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం సంపూర్ణ మద్దతు వుంటుందన్నారు. డిల్లీ ఉద్యమ కారులు ఏ పిలుపు ఇచ్చినా రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేస్తున్నారు. డిల్లీ కేంద్రంగా జరుగుతున్న ఉద్యమంపై స్పందించాలని ఈశ్వరయ్య కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే రైతాంగాన్ని ఆదుకోవటానికి ఎన్నికల సందర్భంగా చేసిన వాగ్దానాలు, అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ నగర్ కార్యదర్శి శ్రీరాములు, వ్యవసాయ సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శి కందుకూరు నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులను ఆదుకునేలా కరువు బృందం పర్యటన ఉండాలి

**– సిపిఐ జిల్లా కార్యదర్శి సి. జాఫర్**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంత జిల్లా రైతులను ఆదుకునేలా జిల్లాలో కేంద్ర కరువు బృందం పర్యటన కొనసాగాలని సిపిఐ జిల్లా కార్యదర్శి సి జాఫర్ మంగళవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. అతివృష్టి, అనావృష్టి తో గత అనేక సంవత్సరాలుగా అనంతపురం జిల్లా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, కనీసం పంట పెట్టుబడులు చేతికందక అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాలు సకాలంలో కురవక పోవడంతో ఖరీఫ్లో వేరుశనగ సాగు గణనీయంగా పడిపోయిందని, ప్రభు ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం అనంతపురం జిల్లాలో కేవలం 7 మండలాలను మాత్రమే కరువు మండలాలుగా ప్రకటించి మిగిలిన మండలాలకు అన్యాయం చేసిందని అన్నారు. అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వం ఒక రూపాయి కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. పండ్ల తోటల రైతులు తమ పండించిన పంటలకు సరైన గిట్టుబాటు ధరలు లేక నష్టాలు చేయి చూడాల్సి వస్తుందన్నారు. జిల్లాలో పెండింగ్లో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి నిధులు విడుదల చేయాలని ఆయన కోరారు. జిల్లాలో నేటి నుంచి కేంద్ర కరువు బృందం పర్యటన సందర్భంగా జిల్లాలో రైతుల వాస్తవ పరిస్థితులను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి జిల్లా రైతులను అన్ని విధాలు ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని సి జాఫర్ కోరారు.

## క్షణికావేశంలో ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

తనకల్లు, మేజర్ న్యూస్ :మండలంలోని రాజువారిపల్లి గ్రామానికి చెందిన తవలంమర్రి వెంకటేష్ (32) క్షణికావేశంలో గొర్రెల రేకుల షెడ్డులో ఉరి వేసుకొని మంగళవారం ఆత్మహత్యకు పాల్పడ్డారు. మృతుడి తండ్రి కిష్టప్ప పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు.. మృతు డు వెంకటేష్ మద్యానికి బానిస అయ్యాడని, ఆరోగ్యం బాగో లేక పోయినా మద్యం సేవించడాన్ని మందలించడంతో క్షణికావేశంలో ఆత్మహత్యకు పాల్పడినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. మృతుడి తండ్రి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం కదిరి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు హెడ్ కానిస్టేబుల్ నాగరాజు తెలిపారు. మృతుడికి భార్య కల్పన, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.

## పైపులకు మరమ్మతులు చేయండి మహాప్రభో



మడకశిర, మేజర్ న్యూస్ :స్థానిక పట్టణంలోని మారుతి నగర్ వద్ద మడకశిర మధుగిరి ప్రధాన రహదారి పక్కన పైపు పగిలి నీరు వృధాగా వెళ్తున్నాయని స్థానిక ప్రజలు వాపోతున్నారు. పైపు లికేజి కి అధికారులు మరమ్మత్తులు చేయకపోవడంతో కాలనీ వాసుల కు తాగునీరు అదేవిధంగా అవసరాలకు నీరు రావడం లేదని కాలనీ వాసులు వాపోతున్నారు. వృధాగా నీరు వెళ్లి లోతట్టు ప్రాంతాలలో చేరి నిల్వ ఉండడం ధ్వారా దోమలు పెరిగి విష జ్వరాలు ప్రభలు తాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, పైపుల మరమ్మత్తులు చేసి, కాలనీ వాసులకు నీటిని అందించాలని వారు అధికారులను కోరారు.

## అనంతపురం నగరంలో ఘనంగా ఖ్వాజా గరీబ్ నవాజ్ ఉరుసు మహోత్సవం



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని ఇందిరా నగర్ లో రెండవ రోడ్డు లో ఉన్న ఖాజాగరీబ్ నవాజ్ ఉరుసు మహోత్సవం సందర్భంగా అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అనంతపురం నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రతి ఏటా ఎంతో వైభవంగా ఉరుసు మహోత్సవం సందర్భంగా అన్నదానం గంధం ఊరేగింపు చాదర్ ఊరేగింపు ఉరుసు కార్యక్రమాన్ని నిర్వహకులు నిర్వహించడం గర్వకారణమని కొనియాడారు. ఇందిరానగర్ ప్రాంతంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని కుల మతాలకు అతీతంగా నిర్వహించడం ఆనవాయితీగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనల కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఇసాక్, నాయకులు దౌలా దాదా ఖలందర్ శీన భారతీ తదితరులు పాల్గొన్నారు



## హెచ్ఎంపివి వైరస్ పట్ల అప్రమత్తంగా ఉండాలి..

మడకశిర మేజర్ న్యూస్: హెచ్ఎం పివి వైరస్ పట్ల ప్రజలు ఆరోగ్య సిబ్బంది అప్రమ త్తంగా ఉండాలని సత్యసాయి జిల్లా డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ మంజువాణి తెలియజేశారు మడకశిర మండలం నీలకంఠాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ఇతర రాష్ట్రాల్లో హెచ్ఎంపివి కేసులు నమోదైన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైందని ఇప్పటివరకు రాష్ట్రంలో హెచ్ఎంపివి అనుమానిత కేసులేవి నమోదు కాలేదు అన్నారు ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఓపి కౌంటర్ల వద్ద శానిటైజర్లు ఉంచాలని శ్వాసకోశ సమస్యలతో వచ్చే కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి ప్రజలు వ్యక్తిగత శుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి రోగ నిరాధక శక్తి తక్కువగా ఉన్నవారు శిశువులు దీర్ఘకాలిక అనారోగ్యాలతో బాధపడుతున్న వారు అప్రమత్తంగా ఉండాలి మరియు ఆస్పత్రి సిబ్బంది ఆశా వర్కర్లు ప్రజల్లో అవగాహన కలిగించాలని ఆమె తెలియజేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ జయవర్ధన్ రెడ్డి కాంతరాజు ఆశా వర్కర్లు ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సీ కులగణన తప్పులు లేకుండా చూడాలి...

**– ఎమ్మార్పీయస్ చంద్ర,ఓబులేష్**



శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల మండల వ్యాప్తంగా వున్న సచివాలయా లలో పంచాయితీ కార్యదర్శులకు ఎస్సీల కులగణలో నెలకొన్న సమస్యలపై వినతి పత్రాలు సమర్పించినట్లు ఎమ్మార్పీయస్ నాయకులు చంద్ర,ఓబులేష్ తెలియ జేశారు. శింగనశల తహాశీల్దార్ బ్రహ్మయ్యకు వినతిపత్రం అందిస్తామని తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ కులగణ జాబితాలో ఎటువంటి తప్పులు లేకుండా చూడాలని తెలియజేశారు. కులగణన జాబితాలో తప్పులు లేకుండా వుండాలంటే ఆ సమాచారాన్ని తమకు అందించాలని వారు కోరారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ

కదిరి టౌన్, మేజర్ న్యూస్ :అఖిల గాండ్ల తేలికలు, ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల రాష్ట్ర సంఘం రూపొందించిన క్యాలెండర్లను కదిరి గాండ్ల సంఘం సీనియర్ నాయకులు న్యాయవాది సివి కృష్ణమూర్తి ఆవిష్కరించారు. పట్టణంలోని శ్రీకృష్ణ ఫంక్షన్ హాల్ నందు సత్యసాయి జిల్లా ఏ జి టి యు పిఎస్ జిల్లా అధ్యక్షుడు కే. కృష్ణయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కే.హరి కుమార్ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ఈ క్యాలెండర్ ఆవిష్క రణకు ముఖ్య అతిథిగా పాల్గొని న్యాయవాది సి వి కృష్ణమూర్తి 2025 క్యాలెండర్ ప్రారం భించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సత్యసాయి జిల్లా కదిరి తాలూకా గాండ్ల ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షన్ ఆర్ల సంఘం నాయకులు కే. కృష్ణయ్య, పట్నం హరి, కే హరి హరి కుమార్ కే చంద్రశేఖర్, సి శ్రీనివాసులు, కే వెంకట ప్రసాద్, ఎన్. నాగ రాజు, గాండ్ల వారి పల్లి రామాంజనేయులు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# తుల సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు...

**– తహాశీల్దార్ బ్రహ్మయ్య,టిడిపి కన్వీనర్ గుత్తా ఆదినారాయణ**

**శింగనమల, మేజర్ న్యూస్ :** శింగనమల మండలం నాయనవారిపల్లి గ్రామంలో రెవెన్యూ సదస్సును నిర్వహించారు.రైతులు ఇచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని తహాశీల్దార్ బ్రహ్మయ్య పేర్కొన్నారు. మండల పరిధిలోని బుడ్డేపల్లి గ్రామ పంచాయతీ నాయనవారిపల్లిలో ప్రభుత్వ ఆదేశాల మేరకు రెవెన్యూ సదస్సు నిర్వహించామని తెలిపారు. ఈ సందర్భంగా తహాశీల్దార్ బ్రహ్మయ్య మాట్లాడుతూ రీ సర్వే చేసిన అనంతరం ఎల్ పి ఎం లో ఉన్నటువంటి భూమిని విడగొట్టాలంటే 50 రూపాయలు చలానా కట్టి చేసుకోవాలని తెలియజేశారు.రైతులు అందించే ప్రతి సమస్యను పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా టిడిపి మండల కన్వీకర్ గుత్తా ఆదినారాయణ మాట్లాడుతూ గత ప్రభుత్వాల నిర్లక్ష్యంతో రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారనే ముఖ్య ఉద్దేశ్యంతో కూటమి ప్రభుత్వం ప్రతి రెవెన్యూ గ్రామంలోను రెవెన్యూ సదస్సులు ఎర్పాటు చేసి రైతుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తోందని




తెలియజేశారు.రైతులు వారి సమస్యలను రెవెన్యూ అధికారులకు తెలియజేస్తే సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తారని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ స్టీఫెన్ వరకుమార్, ఫారెస్ట్ ఆఫీసర్ రామ్మోహన్, ఎండోమెంట్ అధికారి గుర్రప్ప, సర్పంచ్ రమణమ్మ,టిడిపి మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ, గుర్రం లక్ష్మీనారాయణ, వీఆర్వోలు నాగేంద్ర,దాదా పీరా, ఇంచార్జి సర్వేయర్ శివానంద,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మాజీ సర్పంచ్ మృతి

**– నివాళలు అర్పించిన తెదేపా నాయకులు**



మడకశిర, మేజర్ న్యూస్ :మండల పరిధిలో ని చందకచెర్ల పంచాయతీ కొత్తలం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పెద్ద హనుమం తప్ప మంగళవారం ఉదయం అనారోగ్యం తో మరణించారు. ఈ విషయం తెలుకున్న తెదేపా నాయకులు అక్కడకు చేరుకొని ఆయన మృత దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.. పంచాయతీ అభివృద్ధి కి ఆయన అహర్నిశలు కృషి చేస్తూ, మనసున్న వ్యక్తిగా ఆయన మంచిపేరు తెచ్చుకున్నారని, అటువంటి వ్యక్తి మరణవార్త పంచాయతికి తీరని లోటని గ్రామ ప్రజలు మరియు తెదేపా నాయకులు తెలిపారు.పెద్ద హనుమంతప్ప కుటుంబ సభ్యులను తెదేపా నాయకులు ఓదారుస్తూ, ధైర్యం చెప్పారు.హనుమంతప్ప కుటుంబానికి తెదేపా పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని స్థానిక తెదేపా నాయకులు తెలిపారు.

## రాష్ట స్థాయిలో పతకాలు సాధించిన నార్పల విద్యార్థులు

నార్పల,మేజర్ న్యూస్ :నార్పల మండల కేంద్రానికి చెందిన ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలలో నైపుణ్యత సాధించారు.రాష్ట్ర స్థాయి క్రీడలలో గెలుపొందిన క్రీడాకారులను పాఠశాల ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. 2024-25 విద్యా సంవత్సరం అండర్ 14-నెట్ బాల్ నందు సాయి మాదవ కాంస్య పతకం సాధించారు. అండర్ 17-నెట్ బాల్ కు రామచరణ,పశాంత్, అండర్ 17 బేస్ బాల్ నందు హేమంత్ కుమార్ రెడ్డి,అండర్ 17 సాఫ్ట్ బాల్ నందు మున్నా, అండర్ 17 హాకీ నందు మనోజ్,రామచరణ తేజ పాల్గొని పథకాలు సాధించారు.అండర్-14 బేస్ బాల్ నందు గురుప్రవీణ్,అండర్-14 సాఫ్ట్ బాల్ లో మహేష్,అండర్-14 హాకీ నందు మహ్మద్ అవేజ్ గోల్ కీపర్ గా రాష్ట్ర స్థాయి నందు జిల్లా జట్లకు ప్రాతినిథ్యం వహించారు. అండర్ 17 వాలీబాల్ నందు వెంకటేశ్వర రెడ్డి ఎంపిక కాగా అనారోగ్యంతో కారణంచేత పాల్గొనలేకపోయారు.




## బీసీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకోండి

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్: బీసీ నిరుద్యోగ యువత ఎంఎస్ఎమ్ఈ పథకం కింద బీ.ఫార్మసీ/ ఎం .ఫార్మసీ చేసిన వారు బీసీ కార్పొరేషన్ కింద జెనరిక్ ఫార్మసీ ఏర్పాటుకు, స్వయం ఉపాధి పథకం కింద సబ్సిడీ రుణాల కోసం ఆన్లైన్లో ఈనెల 8 నుండి 16వ తేదీ వరకు దరఖాస్తు చేసు కోవాలని ఎంపీడీవో రాబర్ట్ విల్సన్ తెలి పారు. 20- 60 సంవత్సరాల లోపు వయసు వారు అర్హులని, మండలం బీసీ కులాల్లోని అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## పంచాయతీ కార్మికులకు దుప్పట్లు పంపిణీ



నల్లమాడ, మేజర్ న్యూస్: నల్లమాడ మేజర్ పంచాయతీ పారిశు ధ్ధ్య కార్మికులకు దుప్పట్లను తెలుగు దేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సామకోటి ఆదినారాయణ మంగళవారం పంచాయతీ కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పంచాయతీ కార్మికులు కరోనా కష్ట కాలంలో వారి ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పారిశుధ్ధ్య పనుల నిర్వహించి ప్రజలందరి ఆరోగ్యాలను కాపాడారని అన్నారు. పంచాయతీ కార్మికులు వారి కుటుంబ సభ్యులను ప్రత్యేకంగా అభినందించి, వారు చేసిన సేవలను మనం గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విశ్వనాథ రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ మైలే శంకర్, డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు, కొండ్రెడ్డి బయారెడ్డి, ఆర్ నితీష్ కుమార్ నాయక్ (సోను), పాల అంజ నమ్మ, ఎస్. పల్లపు ప్రతాప్, ఎం రవి కుమార్, డ్రైవర్ఎం నరసిం హులు, ఏ మురళి, వి మహేంద్ర నాయక్, మాజీ డీలర్ రామప్ప, ఎన్ నరసింహులు, కృష్ణయ్య, అగ్గి రాముడు, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.